శ్రీ

దత్తనామూర్తిపరబ్రహ్మణే నమః


స్త్రీసాహసము.

ఇది

కృష్ణాజిల్లాకు భాగవతుల కూచిపూడి గ్రామవాస్తవ్యుండైన
వేంపటి నాగేశ్వరరాయ పుత్రుండును హారీతి
గోత్రోద్భవుండు నగు

వేంకటనారాయణచే

రచియింపబడి



బుక్కుసెల్లరు
కాజసెట్టి శేషగిరిరావు అండ్ బ్రదర్సు వారిచే
ప్రకటింపబడియె,

యస్. వి. రంగాచార్యులచే
శ్రీరంగనాథ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

మాయూరం.

1926

All Rights Reserved.

వెల 0—10—0

ఈ నాటకమునందు వచ్చు పాత్ర[illegible]

పురుషులు.

సూత్రధారుడు

పారుష్యుఁడు కథానాయకుఁడు.

మంత్రి

ధూమ్రాక్షుఁడు. రాక్షసరాజు,

వలీముఖుఁడు. }
వినాశకుఁడు } రాక్షసులు.

కారాగృహాధిపతి.

సేవకుఁడు.

ఇంద్రుడు.

దేవదూత.

యువరాజు. కథానాయకుని కొమారుఁడు.

స్త్రీలు.

నటి.

రంభ. }
ఊర్వశి. }
మేనక } అప్సరసలు.
తిలోత్తమ. }

ప్రమద. }
స్త్రీ } కథానాయిక.
పరిచారిక. }

చ. ధనమునకాసఁజెందఁ, బ్రజముదంబున [illegible] వాని కీర్తిరా
జన [illegible] నిత్యనొందిన [illegible] నైగ [illegible] పించుచుంట [illegible]
[illegible] శిఖామణి [illegible]
[illegible] గహింపుమా.

ఇట్లు సర్వజనవిధేయుఁడు,

తెంపటి వెంకటనారాయణ.

స్త్రీ సాహసము.

నాంది.

చ. మోహరము కోడఁ బౌరుషముఁ గొంచు, సతీత్వము చాటుసేయుచుం
బతికరవాలము గొని, శుభంబులఁ గాంచి, వినోదలీల స
న్మతిఁ దనసాహసంపుగరిమం బ్రకటించుచు మిమ్మనస్య, స
భ్యతతికి నిర్విచారమును భావుకము న్సమకూర్చుఁ గావుతన్.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—(ప్రవేశించి) ఆహా! ఏమి! ఈ మహేంద్రవైభవము, రాజకుమార సందర్శనమును నాకిదివఱకెన్నఁడును గలిగియుండలేదు. నేనిదివఱకెన్నిసారులో నాటకప్రదర్శన మొనర్చియుంటిఁగాని, యొకనాఁడును నింతటిసభాస్తారుల యానందము సంప్రాప్తము గాలేదు. రాజాధిరాజులును, పండితప్రకాండులును, వణిక్ప్రముఖులును, నాగరికజనంబులును గనులపండువు సేయుచున్నారు. నేఁడాలస్యము చేసితినో నప్రతిష్ఠపాలగుదును. కావున నాప్రియురాలిం బిలిచి కర్తవ్యమును దెలుపవలయును.

(తెఱవంక జూచి)

గీ. నిర్జయస్థానములనుండి నియతిదప్పి
హ్రస్వసుకుమారంబునిండ బహిఃప్రదేశ
మావరించెను, నిముకయైనమనకు
నిలువఁదావీయఁబోదు సభ్యులముదంబు.

ఓ పూజ్యురాలా! ఏమి సేయుచుంటివి? వేగము రారమ్ము.

నటి—(ప్రవేశించి) నాథా! నమస్కారము.

సూత్రి—అభీష్టసిద్ధిరస్తు.

నటి—ఆర్యా! మీ యాజ్ఞకై నిరీక్షించుచుంటిని.

సూత్రి—ఇతీ! సభ్యుల యానందమేమో తెలియునా!

నటి—సభాస్తారుల స్త్రీపురుషసంఖ్యంబట్టి చూడఁగా వారియానందము పూర్ణముగా స్ఫురించుచున్నది.

సూత్రి—ఏమని?

నటి—కుశలవాగ్రగణ్యుండును, ఉత్తమకుల సంజాతుండునగు దొంపటి వేంకటనారాయణాభిధేయునిచే నూతనముగ రచియింపఁబడిన స్త్రీసాహసమను నాటకరాజ ప్రదర్శనము నవలోకింపవలెనని.

సూత్రి—సమయజ్ఞవగు నీకుఁ జెప్పనదియేమి? తెదను సారంబుగ వసంతముం గాదుము.

నటి—చిత్తము.

గీ. జమ్ముజమ్మని తుమ్మెదల్ గ్రమ్మి కమ్మ
దమ్మున సుమమ్ముల నెసమ్ము నెమ్మి నమ్మఁ
గొమ్మకొమ్మన కోకిల పాటమ్ము సేయు
సొమ్మసిలి లేచి మధుకరనమ్ము సేయు.

సూత్రి—మేలు మేలు.

నటి—గీ. శారికాకీరపరభృతవారము సహ
కారములఁ జేరి కోరి యాహారమిచ్చు
దీరఁ గడుపార మెక్కి సమీరధూత
శారశాఖల నొసరించుఁ జాగరవము.

సూత్రి—సుందరివనే! నీగానంబు నాకేగాదు కవిశిష్టులకుఁ గూడ రంజించునుగాక!

నటి—నాథా! నవీన నాటకంబున సభిష్టులున్నారా? లేని యూపభాజనసంఖ్యయే చాటుచున్నది.

సూత్రి—భరతవిద్యాపాండిత్యమున మిన్నలనఁ దనరి సిరిగలవారగుటచే నేతన్నిమిత్తమునం గొందఱు దుష్టులు ఉండవచ్చును. ఉన్నను వారితో మనము వాదము పెట్టుకొననేల? సర్వమును భగవంతుఁడే ధారణసేయఁగలఁడు. ఇఁక సత్పురుషసంగమునఁ గాలయాపన మొనర్చుట యుపయుక్తము. కావున మనపనిలో మనము ప్రవర్తిల్లుచుండవలయును.

నటి—చిత్తము. అన్నివిషయముల కిదివఱకే సిద్ధముగానుంటిమి.

సూత్ర—అట్లయినఁ గథాంశమునకు దిగుటయే లెస్స.

ఇది ప్రస్తావన. (ఇరువురు నిష్క్రమింతురు)

శ్రీ

దక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః.

స్త్రీ సా హ స నా ట క ము.

ప్రథమాంకము.

(స భా భ వ న ము.)

[విక్రమార్కుఁడు, మంత్రి ప్రవేశము.]

విక్ర—అమాత్యవరా! రాజ్యభరంబు మిగుల బాగంబుగదా!

సీ. పూజ్యమై బహుధన ప్రాజ్యమైనిరతిసం
భోజ్యమైయొప్పు సామ్రాజ్యమున్న
సురతాంత విశ్రాంతి సురకాంతలకుఁ గల్గు
కాంతులన్దెగడెడి కాంతలున్న
రాజరాజతినూజ రాజసద్వర రాజ
రాజితసౌందర్య రాజియున్న
మందారసందోహ బృందారకనికేంద్ర
కుంద సుందరయశో బృందమున్న

గీ. నడపెఁగాచిన వెన్నెలౌ క్రియున్న
యును నిరర్థకమౌచును సంగఁగాదె
ప్రజలపాలించి ప్రఖ్యాతి వడయనట్టి
మనుజపతులకు సిరియున్న మంత్రివర్య.

కావున—గీ. యజన దానసుకర్మంబు లధ్యయనము
దస్యుహింసయు క్షాత్రంబు దనరఁ బ్రజల
నేలవలె మోదమలరంగఁ బాలనమున
ధర్మమార్గంబునన్జిక్కి ధరణిపభుఁడు.

ఇట్టికష్టముల కాస్పదంబగు రాజ్యంబు సౌఖ్యప్రదంబగుట యెట్లు ?
మఱియు,

చ. నిరతము వేదపాఠముల నిర్మలతన్బఠియించుచుండ్రె భూ
సురలు; జయాభిలాషరిపుసూదనులై మనువారె బాహుజుల్
వరమతిధర్మమార్గమున వైశ్యులు నర్థముగూర్చుచుందురే
చిరతరభక్తియుక్తులెడసేయక పాదజు లున్నవారలే.

మంత్రి—దేవా ! భవాదృశులు, రాజ్యంబేలుచుండఁ బ్రజలకుఁ గొఱంతయనునది యావంతయేనిఁ గలుగనేర్చునే !

గీ. విధిని విద్యల నిరసించు విప్రవరులు
ప్రజలసౌఖ్యాబ్ధిదేలించు రాజవరులు
వర్తకంబులఁ బ్రబలులౌ వైశ్యవరులు
పాడిపంటలఁదిలసిల్లు పాదజులును.

అమితానంద సౌఖ్యప్రదులై మనుచున్నవారలు.

సేవ—రాజచంద్రా ! ద్వారమున కొందఱు పౌరులువచ్చి కాఁచి యున్నవారలు.

రాజు—సత్వరమ ప్రవేశపెట్టుము

మంత్రి—పౌరులారా ! కుశలమా ?

పౌరు...ఎక్కడికుశలము.

1 పౌరు-సీ. రాజచంద్రమ నేఁడు మాబ్రతుకులెల్ల
భగ్నమైపోయెఁ బ్రారబ్ధవశము చేతఁ
గారుమొకములు మితిలేక చేరి కానఁ
బైరులెల్లను ధ్వంసంబుపరచె

విక్ర— నకట !

2 పౌ—ఉ. దేవరయేమి తెల్పుదుము !

విక్రి— దీనతనొంచెదరేల చెప్పుఁడీ

2 పౌ—భావవికోటిరూపతర వన్య మృగంబుల బాధనక్కటా
చావగలేక వచ్చితిమి

విక్ర— శంకర

2 పౌ— మీఱలు వానిఁ జంపి వే
మావరి భూములీతిఁదిని మానవనాయక పండఁ జేయవే.

3 పౌ—రాజచంద్రా! నేఁడు మా దౌర్భాగ్యవశమున నెడతెగని క్రూరమృగచయంబు వెడలి మార్గంబుల గ్రంతలను, పైరల పొంతలను, గృహంబుల చెంతలను, లెక్కలేక చరియించుచున్నయవి. మహాప్రభూ! వాని బారినుండి మమ్మెట్లు రక్షించెదరో!

విక్ర—పౌరులారా! భీతిఁ బొందకుఁడు.

గీ. నేఁడు చనుదెంచి యావనానీకములను
ద్రుంచి పైరులమీఁదు సంతోషమొసఁగఁ
జేయువాఁడను మునుపోలె శీఘ్రముగను
జని నివాసభూములఁ దగఁ గనుఁడు సుఖము.

పౌరు—చిత్తము. మహాప్రభూ! (అని నిష్క్రమించుచున్నారు.)

విక్ర—చివశేఖరా!

గీ. పౌరవజనములవంతలఁ బాఱదోలి
రక్ష మొనరూర్చు టెంతయు ముఖ్యమైన
కార్యమాఁగద మనకిలఁగాన వేగ
వేటకరుగంగవలయును ప్రియముతోడ.

కావున వేటకాండ్రకుఁ బ్రయాణంబు దెల్పి సిద్ధముగ నుండుము. నేటికి కొల్వు చాలింతము.

(అని అందఱు నిష్క్రమించుచున్నారు.)



ద్వితీయ రంగము.

అరణ్యప్రాంతోద్యానవనము.

[రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలు ప్రవేశము.]

రంభ—సఖులారా! ఏమి! ఈవన రామణీయకము.

సీ. కుసుమాళిమకరంద, రసపానమొనరించి
వెడలి ఝంకృతిసేయు భృంగతతులు
కిసలయంబుల మెక్కి కిలకిలఁ గూయుచు
శుకశారికాది డి భకి చయంబు
విరితండములనుండి వెడలినత్తావుల
వెదజల్లువిరుల సమ్మోదముగూర్చ
ఫలవృక్ష సముదాయములను భాసిల్లుచు
వనమహాలక్ష్మి యౌవనము దాల్పె

గీ. వనిత యౌవని సందన వనము భాతి
నొప్పుచున్నది మిక్కిలి నెప్పుడగను
యిందు వసియించి తావుల హాయిగాంచి
వేడ్క బరికించి పోదమో వెలదులార.

ఊర్వ—అక్క! ఆవంకఁ జూడుమా.

గీ. ప్రమదవనములు కానలోఁ బ్రతిఫలింప
విరులు ఫలములు తానకముల్ సరిగఁ గాంచి
సుదతి! పూదోఁట వేళులు జవ్వనంబు
బెదరఁ దరువిడి సాగుఁ బూఁబొదలయందు

మేన—అక్కలారా! యీవనప్రదేశమున దక్కలు లఁ కిలకిలఁ జేయు కోకిలారవంబులును మిక్కిలి ముద్దుగులికి మధురంబయి వినసొంపుగఁ జేయు మత్తమయూరములయొత్తములును, షట్పదసంఘంబులుగలిగి రాజిల్లు నీవన మపర నందనోద్యానవనమని తోఁచుచున్నయది.

చ. వనములయందు నింపుగలవచ్చితి మేచెలి వింతపింతగాఁ
గనులకు విందొసంగు నటుగావున పుష్పచయంబు గోసి యీ

వనలతికానికుంజముల బాగుగ శయ్యలమర్చి పాటలన్
దనియఁగ నాటలన్సలిపి తావులయందు జరింతమిచ్చమై.

తిలో — ఈవనశృంగారమునుఁ జూడఁ గ్రీడావిహారవినోదముల నొందఁ గోరువారికి సుఖప్రదంబును ఆనందజనకంబును నై పరిణమించుననుట కెంతమాత్రము సందియము లేదు. కావున కొంతవడి మన మీవనప్రదేశముల విహరింపవలయును.

[ధూమ్రాక్షుఁడు మొదలగు రాక్షసులు ప్రవేశము.]

ధూమ్రా — ఓయీ! బలిముఖ!

సీ. నెల కేల్పు సరిసేయు, నెమ్మోముగల యింతి
కన్నులవిందుగాఁ గనక యున్న
సుధకంటె తీయ్యని యధరంబుగల నాతి
బిగియారఁ గౌఁగిటఁ బెనపకున్న
నిల్వుటద్దంబుల నిరసించు చెక్కుళుల్
గలనారి ముద్దిడఁ గానకున్న
కలకలనవ్వులతోఁ గలిసిన వాక్కులు
గలకాంతతోఁ గేళి సలుపకున్న

గీ. బాహుబలమేల సిరులేల బ్రతుకదేల
రాజ్యభారమేల వనవిహారంబులేల
అసురనుతులేక కరులేల హయములేల
జవ్వనంబేల పృథ్విపై జన్మమేల.

మఱియు,

గీ. అజుఁ బగతునైనవలీల నదమినాఁడ
పార్వతీనాథువరములఁ బడసినాఁడ
మేరలేనట్టి బలమున మెలఁగువాఁడ
గాని సురసతి కూటమున్ గనగనైతి.

బలీ — దేవా! బాహుబలసంపన్నులగు మనదానవవీరు లనేకులచ్చ

రలపొత్తునకైన యభిలషించి సమసిరి. దేవర నట్టివాంఛను బూన వలదని మిక్కిలి ప్రార్థించెదను.

ధూమ్రా—ఏమీ! మనదానవవీరు లనేకు లచ్చరలఁ గోరి సమసిరిగా! అదియెట్టిదియో నేనుఁ గన్నుఁగొని యెదఁగాక.

బలీ—(అచ్చరపలుకు లాలించి) దేవా! ఈచేరువ స్త్రీలపలుకులవలె వినవచ్చుచున్నయవి; ఆలింపుఁడు.

ధూమ్రా—(ఆలించి) అవునవును. కాంతాజనంబుల పలుకులవలెనే తోఁచుచున్నయవి.

రంభ—మేనకా!

చ. మనచెలిపూలఁగోయుతరి మాటికి నిట్టట్టు సంచరించుచున్
ఘనతరవృక్షరాజనవకమ్రదళాంతరదృశ్యమానయై
దనరుచునుండెఁ జూడుమదె తద్దయుఁ గాంచన దేహకాంతులన్
ఘనదళమధ్యభాగమునఁ గన్పడు చంద్రికఁ బోలె నెచ్చెలీ !

మేనక—బాగుగఁ బోల్చితివి. నేను వర్ణించెద వినుము.

గీ. సారెసారెకు విటులపై శరము లేయ
వంగిసాగెడు మదనుని సింగిణియనఁ
గుసుమముల మాటిమాటికిఁ గోయువారి
బడలి పరిపరి నిలుచు నీనెలఁతయొకతె.

(అని పుష్పములఁ గోయుచుండును.)

[ధూమ్రాక్షుఁడు మొదలగురాక్షసుల ప్రవేశము]

ధూమ్రా—(అచ్చరలఁ బరికించి) ఔరా మన్మథా! ఆహా! ఏమి యీసుందరీమణుల యందంబు! నే నిదివరకెందఱినో సుందరులఁ జూచితిని కాని యిట్టి యందముగల సుందరాంగుల నెందునుఁ జూచి యెఱుంగను ఔరా! ఏమి యాచతురానన చతురత, యిక్కాంతల చక్కదనంబంతయు నొక్కచోఁ జేర్చి యీచక్కెరబొమ్మల సృజియించెనని తోఁచుచున్నయది. కానిచో,

ఉ. వీరి మొఱుంగు చెక్కులును వీరి యొయారము దృగ్విలాసముల్
వీరి ముఖంపు సొరులును వీరి విలాసము వీరి యంద మిం
పారయ నెట్టివాడు తమియందుఁ దగుల్కొనఁడే ధరిత్రి నే
నారసి చూచుటొప్పుదుఁగ నొయ్యన వీరిని దాసి పట్టెదన్.

రంభ—చెలులారా! మనమిందు విహరించు టెఱిఁగి కాఁబోలు దానవులు మనలఁ బట్టఁగోరి వచ్చుచున్నార లిప్పుడేది దిక్కు! త్వరపడుఁడు. (అని సఖీ మొగముల పరువులిడెదరు.)

[దానవులు వెంటాడించి యూర్వశి నెత్తుకొని చనియెదరు.]

అచ్చ-(ప్రవేశించి) హా! సోదరీ! ఊర్వశీ! అని మూర్ఛిల్లుచున్నారు.)

రంభ—ఆ. మమ్ముల నెడఁబాపి మనుజాసనుఁడు నిన్ను
బట్టి వేగముగను బరచుతరని
జననుమమ్ముఁదలచి యొంతెతపించితో
కలఁతజెది ప్రాణముల విడిచితో.

మేన—అక్కా! ఊర్వశీ! ఉషఃప్రారంభము విడిచి యానవితలంబునసంగల వింతవింతయా కుసుమంబున సల్వారము పింగుల సభ్రమాంబునఁజను తెంచి యానందమంగల లతావలయంబుల నింపుగని సంతసించుచు నిష్కళంకలి కేగుదెంచి మాకెత్తెల వినోదముగా విహరించుచు నాలుగాలంబు గడపుచుంటిమి.

ఉ. దానవు డేగుదెంచి మన తత్తరపాటునుఁ గాంచి నిన్
జేసియు పోటునంటి వసి నెవ్వల నకుఁదిగ్గిస్సి దూరిగలా
మానిసిరింపుల ద్దరితె మానిసి నిద్రి నపోయి రక్కటా
మానసముందు కుందుముని మమ్ములఁ ద్రోసియు మాపువారిధిన్.

ఇత్తరి నాకభువనంబున కెత్తికున జననేత్రము సిరిమోగదుఃఖ మేఘసంబున జల్లారును. దానవ హాతకుల మరణంబెట్లు సిద్ధించును. సంపూర్ణ పూర్తిమాచంద్రునింగోలు నీ నెమ్మొగంబుఁగన మాకెటుల లభించును! మాకేది దారి (అని దుఃఖించును.)

తిలో—(దుఃఖముతో) అక్కలారా! మన మిక్కరణిని దుఃఖించుచుండిన నేమి లాభము! ఆరాక్షసులు మడియుటకు నాకొక చక్కని యుపాయముం దోచుచున్నది యది యెద్దియనిన శౌర్యసాహస ప్రతాపధురంధరుండును, దీనజనరక్షాపరాయణుడునగు విక్రమార్కుండనుచక్రవర్తి యొకండు గలండు. మనమాతనిపాలికింబోయి యీకథ తెరంగంతయు నెరిగించి యీదుఃఖసాగరముం దరిం జేరుదుము. ఆతనిచేతగాక తదన్యులచేత నీదనుజహతకుం డంతమొందండు కావున పోదములెండు. (అని అందఱు నిష్క్రమించుచున్నారు.)

(విక్రమార్కుని ప్రవేశము.)

విక్ర—ఆహా! ఈతురంగరాజము మిక్కిలి నన్నలయించి యెంతదవ్వునకుం గొనివచ్చినది!

చ. ధరిపదమూన కేగతిని దాటుచు వెక్కసుం జేతిచూచుచున్
బరుగిడు వాచ్చె నేండీ యడవి బావురె దీవిని బట్టశక్యమా
హరిహరులైన గాని యికటా! శ్రమయాయెను వ్యర్థమయ్యె నీశ
రమున కూల్చినాండ నిక జయ్యన నీహరిణంబు నేయ్యెదన్.

(అని బాణమును వదలి దిక్కులు పరికించి) నాశరహతినైనను జక్కగ పొదలంటదూరె హరిణ మదృశ్యమాయెనదే! ఇది మాయామృగమ్ము గాదుగదా!

(అచ్చరలు ప్రవేశము.)

అందఱు—రాజచంద్రా! భూలోకదేవేంద్రా! రక్షింపుము. రక్షింపుము. (అని పాదములపైం బడుచున్నారు.)

విక్ర—ఆర్తజనరక్షణచణపరతంత్రుండగు నీవిక్రమార్కుండు పంచభూతములసాక్షిగ మీకథయు ప్రధాన మొనరగెను. వెరవకుండు. (మోములుంబరికించి) మీరీగతి వగపొందుటకుం గారణమేమి? మీరెవరు?

అచ్చ—(దుఃఖమున మిన్నకుండును.)

విక్ర—వారిజాక్షులారా !

క. ఆహవమున మామకపటు
బాహాబలమేర్పడంగఁ బశుపతియైనన్
శ్రీహరియైనన్శక్రుఁడున్
ద్రోహముఁగావించెనేని ద్రుంతు నిజముగన్.

మీమనమునన్నల వెఱపుమాని కారణమువచింపుఁడు మీరలెవరు?

రంభ—రాజచంద్రా ! మేము సురలోకవేశ్యలము. రంభ, ఊర్వశి, మేనక, తిలోత్తమలనెడి పేరులఁ బరగువారము.

విక్ర— ఓహో! మీరలింద్రలోకమువారలా! సరే! ఇప్పుడుమీ వంతకుఁ గారణమేమి?

రంభ—

సీ. నరపాలచంద్రము. ధరవింతలరయంగ
వాంఛనల్వారమును. వచ్చినాత
మీకాననంబులం, దంపుగాఁబూఁదోఁట
విహరించుచుండఁగ, వెఱపుగొలుప
భీకరార్భటులతోఁ బెలుగఁజనుదెంచి
రక్కసుఁడూర్వశి రాజవదన
గనిఁగొనిపోయె నేమనివచియింతు మే
మక్కట చెలిఁబ్రోవ, దిక్కుగనక

గీ. వచ్చి రాజేంద్ర నీపాద పల్లవములఁ
బడినవారము దనుజుని పసయడంచి
దయనురక్షించి సఖిని మాదరికిఁజేర్చి
వంత నెడబాయఁజేయుమో వసుమతీశ.

మేన—రాజేంద్రచంద్రా ! దయాసాంద్రా ! మేమీవరకనేకపర్యాయము లీవసిస్థలి కిరుదెంచినారముగాని యెన్నఁడిటువంటి యవస్థనొందుటెఱుంగము. నేఁడు మాప్రారబ్ధవశమునఁ గాఁబోలు. ధూమ్రాక్షుఁడను క్రూరదానవుఁడు వెంటఁబడి మాచెలిని గొని

పోయెను. దయామయా! ఆదనుజహంతకునిఁ దెగటార్చి మాచెలి
ని రక్షించి మాకు సంతుష్టి యొసంగుము. మఱియు;

క. ప్రమదామణి సద్గుణమణి
రమణిని గొని చనియెఁ గ్రూర రాక్షసుఁ డడిన్
సుమశరసమ! యాదనుజుని
సమయింపుము కీర్తిఁగనుము సాహసము చెలఁగన్.


విప్ర — ఓకాంతామణులారా! వెఱవకుఁడు.

మ. ధరణీభాగము సంచలింపఁగ నిరుద్వ్యాగంబు గండింపను
దురుబాహాతిపరాక్రమంబొలయ నాకాంతర్జగత్ప్రాణులన్
దరమందున్నఁడి సంహరించెను మదోద్రేకంబు సాధించె
హరుఁడే నద్దమునున్నవాఁ డతనితో దాఁగోఁడు ధాత్రి నిల్చునే.
మఱియు, ఆదనుజహంతకుఁడు.

చ. జలధిని డాఁగినన్ గుహల సందులఁ డాఁగిన భూమిఁ జొచ్చినన్
జడియక పోయి సత్వరము స్వర్గముఁ జేరిన నాగలోకమున్
బడసిన బ్రహ్మవిష్ణుసురవంద్యుఁడు శంభుఁడు వచ్చి నిల్చిన
న్విడువక దానవాధముని పీచమడంచెద కూల్చెదన్నడిన్.

తడయనేవిటికి, ఆక్రూరదానవుఁడు చనినమార్గంబు నాకుఁ
జూపింపుఁడు. పోదము లెండు. [అందఱు నిష్క్రమింతురు]

ఇది ప్రథమాంకము.



శ్రీ

దక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

శ్రీ సా హ స నా ట క ము .

ద్వితీయాంకము.

[రంగము, ఆరణ్యము, ఊర్వశిప్రవేశము.]

ఊర్వ—అకటా! ఎంతటిదురవస్థ సంభవించినది!

చ. సిరితలతపఃఫలార్థులు, మునిప్రవరుల్, యతిసంఘముల్, జరా
మరణవిదూరలీల గను ముముక్షులు, నిష్ఠముగొల్చుచుండ స్వ
ర్గసుఖముగాంచు, నింద్రపదమున్ గ్రహించినదేవ్య, సౌఖ్యప్రా
గరిమవహించు, నూర్వశినిగానల దుఃఖిగఁ జేసెదే! విధీ!

పురాకృతము నెవరును దప్పించుకొనలేరు. త్రికాలవేదులకై నను గర్మానుభవమునందుముక్త నైకమ్ము గమ్మును.

తే. గీ. లోకరంభను, మేనకాదులను గూడి
భూమిపాలితమ్ముగ నీవిడుబట్టి నాకుఁ
బొడమి రానేల? నచ్చినఁబోలసుదెందు
కంటబడ నేల? పడిన, వాఁడంటనేల?

మూర్ఖమె ప్రధానగుణముగాఁ గలిగియుండెను నీదానవకుల పాంసనులను మంచిమార్గమునఁ బెట్టుట కాలక్ష్మిమనోహరునకే సాధ్యముగాక దానవాంతకుఁడను పేరొందెను. ఇఁక నాయట్టి యాఁడుదానికిఁ దరమా!

చ. సురలను దేవనాథు నరిసూదనుఁడై రణమందునోర్చి, యా
నరకుఁడు మోహదృష్టుడయినన్ బిలిపించిన, నప్పుడెట్టులోఁ
దరుణము వెంటబాసలిడి, దానవుబారిని దప్పుకొంటి, నీ
విరసుని. ధూమ్రనేత్రుఁ మరపించుటయెట్టులో తోఁచదాత్మకున్.

అయ్యో! దైవమా! పంచాగ్నిమధ్యగతంబగు పక్షికోలె, దనుజపరిపాలితారణ్యసీమ నొంటిగాఁ దగిలియున్న యీ యూర్వసికి దిక్కెవ్వరు? అదృష్టవతులగు చెలికత్తెలు సుఖస్థితినిఁ దప్పకొని పోయిరి.

సీ. చెలులార! యీయూర్వసిని దిక్కు లేనట్లు
దైత్యుబాఁత ద్రోసి తరలినారె!
సురలార! యీదైత్యుఁ బరిమార్చి, ననుఁ బ్రోవ
కూరకుంటిరి మీకు నుచితమగునె
సురనాథ! నీచెంత సరసంబులాడునే
చెలువను గోల్పోయి కలఁతఁగనవె!
మునులార! సత్తపోధనులార! దివిజారి
దుండగమ్ములజూచి తొలఁగఁదగునె!
తే. గీ. భూమిపాలకులార! యీపూర్వదివిజు
సడఁచివైచుట మీకు సాధ్యమ్ముకాదె!
యాఁడుదానినిఁ జెర బట్టు నధమునకును
విజయమిచ్చుటతగునె? యోవిశ్వనాథ!

నామొఱలాలకించువారెవరు? ఈయూర్వసి యిట్టియవస్థలోఁ జిక్కిదుఃఖించుచున్నదని దివిజోత్తముల కెఱింగించువారలయినను లేరుకదా! హా! దైవమా! నన్నెంత దక్కుమాలిన దానినిఁగాఁ జేసితివి!

ఉ. దానవు బారిఁ దప్పినని దారినిఁబోయితిరే, తిలోత్తమా!
మేనక! రంభ! పోయి యనిమిషపతింబురికొల్పి పంపఁగాఁ
బూనకయుంటిరేల? ననుఁబూర్వసుపర్వున కప్పగించి, మీ
ప్రాణముఁగాచికొంటిరొకొ? ప్రాణసఖిన్ బులివాఁతఁద్రోతురే?

ఆపదవచ్చినప్పుడడ్డుపడువారే మిత్రులగుదురుకాని, సుఖముగనున్నపుడు "నీయంతవారు లే"రని వెంటఁదిరిగి కష్టమువచ్చినప్పుడు

కడకుఁబోయెడువారుమిత్రులగుదురా ! కష్టకాలమేమైత్రినిఁబరీక్షింప దగినసమయము. అకటా ! చెలిమికత్తెలుఁగూడ విషమైపోతిరి కదా!

సీ. స్వకులాభిమానమ్ము సమసిపోయెనుగదా !
మేనకా ! నీ వెంతదానవమ్మ !
సుఖమున్నవేళ "నాసఖి" యని తెరలాడు
రంభా ! నినున్నమ్మరాదుసుమ్మ !
సాంగత్యమునవచ్చు సఖ్యకీడుసైచుట
యోతిలోత్తమ నీకు నుచితమమ్మ !
నిర్జరోత్తముమోల్పిల నృత్యమ్ము సలుపుచో
నూర్వశిందలఁపక యుందురమ్మ !
తే. గీ. మానహానికినోర్వక మడియుదమనఁ
బ్రాణహానియె లేదు సుపర్వులకును
బలిమినెదిరించి యాపదఁ దొలఁగుదమన
నబల నేతితినోర్చెద నసురఖలుని.

ఈ దానవకులమునఁ బుట్టినవారికి అన్నిసుగుణములును మూర్తీభవించియుండును. శాపదగ్ధులగుటం జేసి లోకకంటకులై దూషింపఁ బడుచుందురు.

చ. తపమునఁదట్టులై రణవిధమ్మునమానితశౌర్యధుర్యులై
తపనమహేంద్రదేవగణతాపసముఖ్యమహాత్మసంఘమున్
గృపయొకయింతలేక యవహేళనముంబొనరించు మూర్ఖపుం
జపలతచేతఁ దత్కులము సర్వముఁగోల్పడుచుందురెప్పుడున్.

అందును శౌర్యరాసియగు నిధూమ్రనేత్రుఁడు విజయాకృత జనాఘుఁడై ప్రపంచమునందుఁ దనకెదు రేదియును లేదని విఱ్ఱవీగుచున్నవాఁడు. (ఒకవంకజూచి) అదిగో ! సాలంకృత విగ్రహుఁడై మదనవికారంచిత్తుఁడై యిట్టెడకు వచ్చుచున్నాడు. అకటా ! యీయాపదనుండి తొలఁగునుపాయము తోఁచకున్నది.

మ. స్వరమా గద్గద మొందుచుండె; మానమా సంక్షోభితంబయ్యె, స్థా
వరమా కాననసీమయయ్యె, కులమా ప్రాగ్దేవతాకృత్యమా
దరమా యొక్కరు సేయరారు, తరమా దైత్యోద్ధతిన్ మాన్పఁగాఁ
జరమావస్థయు నింతకష్టతరమా ! శౌరీ ! కృపోద్యర్ఝరీ !

(దుఃఖముతో) హా ! చెలులారా ! నాకు దిక్కెవ్వరు? నిర్జరనాయకుఁడే యీధర్మాత్మునకు లొంగి యతనిదయచేఁ బునస్స్థాపితస్వారాజ్యసంభావుఁడయ్యెఁగదా ! నేనెట్టుల గట్టెక్కుదును ?

తే. గీ. ధైర్యకులపాంసనుఁడు వీఁడు దర్పకాగ్నిఁ
గ్రాగిమోహాసంతాపుఁడై రయము మీర
వచ్చుచున్నాఁడు, మూర్ఖుని బారినుండి
మానసంరక్షణముగాంచి మనుటయెట్లొ ?

మనమా ! నీవిట్లుదుఃఖించుట యరణ్యరోదనమే. ధైర్యమును వహింపుము. సర్వలోకపోషకుఁడగు శ్రీహరియే యెల్లరకుఁ దారకము. నిశ్చలవృత్తితో నమ్మహాత్ముని ధ్యానింపుము. (చేతులుజోడించి)

మ. ధనమత్తాత్మకులైన కౌరవులు ద్యూతంబందుఁ గౌంతేయులన్
ఘనమాయావిధి గెల్చి, తత్తరుణి కోకల్ విప్ప దుష్కార్యవ
ర్తనులై యుండఁగ, భీతమానసమునన్ రక్షార్థినిన్ వేఁడఁగా
విని యాద్రోవదిఁ బ్రోచినట్టభయమీవే ! లోకరక్షా ! హరీ !

ఓయఖిల జగత్పోషకా ! నీవు దక్క దిక్కునాకెవ్వరును లేరు నీస్వేచ్ఛ కతిక్రమించునది యేలోకంబున నుండదు. ఆర్తనగు నన్నుఁ గాపాడుము. నిరపరాధను.

తే. గీ. మకరిచేఁ బట్టువడినట్టి మదగజంబుఁ
గాచి ప్రాణంబు లొసగిన కరణినిపుడు
క్రూరదైత్యాపహృతనన్నుఁ బ్రోవుమయ్య
దైత్యకుల సర్వతకుఠార ! ధర్మసార.

(ఉన్మీలితలోచనయై ధ్యానమభినయించుచుండును.)

[ధూమ్రమాత్యుఁడు సవిదూషకుఁడై ప్రవేశించుచున్నాఁడు.]

ధూమ్రా—(తొంగిచూచి) ఓహోహో! కాంతావదన చంద్రదర్శనమాత్రమున కామవికారజనితగాఢతిమిరము మనఃప్రపంచమునుండి తొలఁగి నేత్రగిరిగుహాలం బ్రవేశించుచున్నది.

తే. గీ. ఇంతికాదిది మదనునిదంతిగాని
కాంతకాదిది రతిచేతి బంతిగాని
కొమ్మకాదిది రతనంపు బొమ్మగాని
తరుణికాదిది వలపుల బరిణిగాని.

అయ్యారే! ఇంద్రుని జయించి యమరావతీ పురమును విడిచి వచ్చితిని. దాని కేబదిరెట్లు ప్రియతమంబగు నీయింతినిగొని వచ్చుట చేత లోకత్రయములను గైకొన్నయంత సంతోషముతో నుంటిని. ఘోరసమరక్లిన్నశరీరుఁడనయి యున్నపుడు తరుణి నాయెడ విముఖతఁ గాంచినట్లు గన్పడినది. ఇపుడో శృంగార వస్త్రధరుఁడనగుటచేత నా యెడ పూర్ణానురాగమును గాంచఁగలదు.

విదూ—దానవేంద్రా! ఈ బోగముతొత్తు నింతగా వర్ణింతురేల? తెల్లనికళ్ళు, నల్లనిమొగము, పులికోరలవంటి పళ్ళు, ఏనుగుతోఁక కుచ్చువంటి కురులుగలయీకాంతమీకాంతకంటె యందగత్తెయా?

ధూమ్రా—ఛీ! మూర్ఖా! నాతరుణికాదు. ముల్లోకములలో నేతరుణియు నీమెయందమునకుఁ జాలదు.

తే. గీ. చెలువకన్నులు కలువఱేకులనుబోలు
పడతికుచములు హేమకుంభములఁబోలు
నాతిముంగురు లాళీగణమునుబోలు
నీతలోదరికేయింతి యీడువచ్చు.

విదూ—అవును నీకండ్ల కటులనే కనఁబడును. పొరుగింటి పుల్లకూర రుచి యన్నట్లున్నది.

ధూమ్రా — మిత్రమా! నీవిరుపుడు మాటలను జాలింపుము. కాంతా సౌందర్యము రసికులకుఁగాని తెలియదు. నీవూరకొనుము.

విదూ — నే రసికుండ నేనా! నేనెఱుఁగని సరసములు లోకములో నే లేవు.

ధూమ్రా — నీసరసములు నీరసములే

విదూ — కాదు — కాదు. నారసములు నారసములు.

ధూమ్రా — ఈవికటప్రసంగునితో నేమిఁ (ఊర్వశివంకఁజూచి)

తే. గీ. ఎన్నిజన్మంబులెత్తి యేయింద్రుఁడమల
పంకజాక్షి నెయ్యంబుఁ బడయఁగలిగె
నోమెఱుంగరాదు నే జేయుపూర్వ
పుణ్యమున నాకులభ్యంబెఁ బొలతి యిపుడు.

విదూ — కాశికి బోయి కొంగరెట్టఁదెచ్చినట్లు అమరపురి జయించి ముసలి బోగముగొస్తునఁబట్టి తెచ్చితివి. ఇది ఎంతగొప్ప.

ధూమ్రా — ఓయి వెఱ్ఱివాఁడా! ఐహికసుఖములలోఁగాంతా సాంగత్యమే పురుషులకు ముఖ్యమైనది.

విదూ — మనశాస్త్రిల ప్రకారముచూడఁ బరసౌఖ్యములలోఁగూడ నిదియెగొప్పది. యజ్ఞాదు లెందుకుఁ బుట్టినవి?

ధూమ్రా — అన్నియుఁదెలిసిన మూర్ఖమేనా నిజమది? వయస్యా! నీచేఁ గలుగు కాలహరణము మనసునకు నాయాసము గలిగించుచున్నది. కొంచెము నీవూరకుండుము.

చ. తరుణవయస్సుచేత వెలిదామరకన్నులచేత, నిండుచం
దురునగు మోముచేత, విరితూపులగెల్చుచూపుచేత, బం
గరుజిగిమేనిచేత, పలుకన్ సుధలొల్కుమోవిచేత, చూ
పరమునులన్ హరించుచెలువన్ బిగియారఁ గవుఁగిలించెదన్.

విదూ — మనస్సులేకాదు. చివరకుఁ బ్రాణములను గూడ స్త్రీలే హరించఁగలుగుదురు.

ధూ—మనసునకెక్కిన కాంతకంటెఁ బురుషున కదృష్టమేమున్నది?

చ. సురపతి వ్రయికన్నులను జూచియు నీచెలి మోముగోము

పెంపుఁగగ లేక పల్వురు మ్మగేక్షణం దరిజేర్చి. పట్టు లే

విరసుఁడగానుగానఁ దొలివీక్షణమే తగుచోటనిల్పి యీ

తరుణినిఁబట్టితెచ్చితిని, తక్కిన తోత్తులఁబాఱఁదోలుచున్.

విదూ—(కన్నులపైఁజేయిడిచూచి) దానవరాజా! "ఏమో" అను కున్నానుగాని నీవు చెప్పినతరువాత నాకన్నులకు అట్లే కనఁబడు చున్నది సుమా!

ధూ|మ్రా—అందుకు సందేహమేమి!

మ. అరరే! చూచినకొద్దియున్ జెలువ గాయుయ్యారమ్ము వేరెట్లుగా

స్ఫురియింపంగఁదొడంగె; బాపురె! శరత్పూర్ణాబ్జబింబంబు, పు

ష్కరసీమన్నిజకాంతిఁగప్పపగిదిన్, గామోపభోగ క్రియా

తురవిస్తారతనేత్రసీమ నలమెన్ దోరంపుదేహద్యుతుల్.

విదూ—దేవా! నిజము. చూచినకొద్ది మెఱుఁగెక్కుచున్నమాట నిజమే; సందేహము లేదు.

ధూమ్రా—ఈపడఁతి నా బ్రహ్మదేవుఁడు తన సృష్టినైపుణ్య పరీక్షార్థము నిర్మించియున్నాఁడని తలంచెదను. ఈపె శరీరమందలి యే భాగమైనను మహదాశ్చర్యజనకముగానున్నది.

విదూ—పనస నిర్మించుటకు కృపను బ్రహ్మదేవుఁడును దక్క వల్లో నిగు శక్తులుగారిని నాయభిప్రాయము.

ధూమ్రా—ఆవిషయమున నందరు సశక్తులె. అయినను మనస్సంతోషమును వెలిబుచ్చుకొనుట దేహికిసహజము.

మ. అలరుంజ్యాంపములాపదమ్ములుసుభోద్యానప్రయాణార్థముల్

విలసత్పదమ్ములాకరమ్ములు సుభావిర్భావకృత్యానమల్

వలపుంగుంభములాయురోజములు భావప్రౌఢసంస్థాయములే

కలదా! యీలలితాంగిబోలు చెలిలోకంబందు నందేనియున్.

విదూ——ఈమూఢులో కాలలోఁగూడ లేదన్న మాటే.

ధూమ్రా——సహజ సౌందర్య జనకములగు నీమె పరాంగము లన్యోన్యమైత్రి నెట్లు వెలువరించుచున్నవో చూడుము.

మ. అలకల్ మోమున మూర్ప్రేమమెయి కంజాస్త్రప్రభాభూతమా
పలుకన్ విడఁగవేడఁ గోపమునఁ ద్రోయంబూనె హస్తంబులన్
బెలిపైఁగోపములేక ముంగురులు గాసిందీర్పయత్నించుచు; హా!
చెలుముల్ గల్గిన నెట్టిజెట్టి దముఁబున్ జేతిః ప్రియంబిచ్చెడున్.

విదూ——అవును. మఃనము చూచుట లేదా! స్నేహములో నొకరినొకర మెంత యాపేక్షించుకొన్నను, సరసము క్రిందనే సరిపోవుచున్నది. సరేకాని, నీలోనివు సంతోషించుటయేనా? లేక దాసితో సంగతి కదలించి చూచుట యున్నదా?

ధూమ్రా——వయస్యా! ఆమెయును నిప్పుడే కన్నులు విచ్చి ధ్యాన సమాప్తిని సూచించినది. ఇఁక సమీపించి యాడిగెదను. నీవు ప్రచ్ఛన్నముగా నుండి సంగతులాలకించుచుండుము.

విదూ——మంచిది. ఆసందడిలోఁబడి నాసంగతియే మరచెదవేమో! నిష్కారణముగా అన్నమునకుమాడి యిగరవలసివచ్చును.

ధూమ్రా——మిత్రమా! నన్నంత మూర్ఖునిఁగా దలంపకుము.

విదూ——అంత మూర్ఖుఁడవని కాదు నీవేమో మహారసములో మునిఁగి గంట నిముసముగాఁ గడిపెదవు పయినఁగనిపెట్టి కూరక దీపస్తంభమువలె నిలుచుండువానికి ప్రాణముపోక మిడనరములుకృంగిపోవును. అందుకని అనుచున్నాను. తప్పు! ఒప్పు!

ధూమ్రా——నీవు జడియకుము ఆచెట్టుచాటున నిలుచుండి యాడుము.

విదూ——(చాటునకుఁబోయి) ఎవరిగోడవలు వారివి.

ధూమ్రా——[ఊర్వసిని సమీపించి]

మ. తరుణీ! యేటికిఁగోరంగి చెదవు నీదాసు డిదేవచ్చె, త్వ
త్కరుణాపాంగవిలోకనాతుర సునకంజాతుఁడై నీము మ్రుం

దరసిల్చెన్, దయనేలుకొమ్మ, స్మరవిద్యాప్రౌఢిమఁ జూపి ని
ర్జరనాథుం బలెవీవినిన్ గృతమనస్సంతృప్తుఁ గాఁ జేయుమా !

ఊర్వ—(విముఖత నభినయించును.)

ధూమ్రా—చెలియా ! సిగ్గునందకుము.

తే. గీ. వేల్పువార యింగితములేని బేలతనగుట
నిన్ను నుంపుడుగత్తెఁగా నెన్నుకొనియె
నేను పట్టంపు దేవిఁగా నిన్నుఁ జేసి
యతివలందఱ నీసేవ కప్పగింతు.

ఆయింద్రుఁడు నీకొనరించినది మహాపచారమే. అందులకై నీవు విచారపడకుము. నీవతనికి లేకుండఁ జేయుటయే వానికి నేనొనర్చెడు పరాభవము.

శా. నీసౌందర్యము, నీదుసొంపు, ధృతియున్ నీనేర్పు, నీచందమున్
నీయొయ్యారము నేతలోదరుల కేనిం గల్గునే? శక్రికిన్
ప్రాయశ్చిత్తము సేయనెంచుటయు, నీభావంబుఁ బూర్ణప్రమో
దాయత్తమ్ముగఁ జేయఁబూనుటయు, నిన్నాకట్టు హేత్వర్థముల్.

ఆయింద్రుఁడు వట్టి తెలివితక్కువవాఁడు. వాని జతనుండుటచేత నీగౌరవమునకుఁ గూడ భంగము కలిగినది.

ఆ. వె. నేతిబీరకాయ భాతి యింద్రునిగొప్ప
నాతి ! నన్నుఁ గూడి చూతువింక
అందలమ్ముఁ బూన్చి యతికాలు తడికాక
యుండునట్లు సేతు నువిద ! నీకు.

(దగ్గరకుఁ బోయి) మనోహారిణి ! మాటలాడవేమి ?

ఆ. వె. ఎట్టివరములైన నిచ్చి నీసాంగత్య
గరిమఁ గాంచఁ దలఁచి కాచియుంటిఁ
గులుకు పలుకు గములఁ గురియించి నామీఁదఁ
బూర్ణదయను జూపు పువ్వుఁబోఁడి.

ఊర్వ—[తనలో] కామపీడితుండయి యెట్టిపనులనైనను జేయుటకు సిద్ధముగా నున్నాడు. వీని బారినుండి నమ్మదిగాఁ దప్పించుకొను నుపాయము నాలోచించుకొనవలయును. (ధూమ్రమాత్రునివంకఁ జూచి తలవంచికొనును.)

ధూమ్రా—(తనలో) ఈమెకు నాయందుఁ బూర్ణానురాగముండుటం బట్టియే ఈవాల్గంటి వాలుచూపులచే నన్ను సత్కరించియు సిగ్గునఁ దలవంచికొనినది. మెల్లగా నీమె సిగ్గు నపహరించెదను. గాక ! (ప్రకాశముగా)

ఆ. వె. కరుణదృష్టిఁ బరపి కనకాభిషేకంబు
చేసినావు, సంతసించినాఁడఁ
గరయుగమ్ముచేతఁ గౌఁగిలించి సుమాస్త్ర
భయము దీర్పుమబల ! ప్రాణపతికి.

ఊర్వ—[చిఱునగవుతోఁ దనలో] వీఁడు పరమనీచుఁడు. వీనితోఁ గఠినముగా మాటలాడితినేని విరసప్రవర్తకుఁడగును. అయిన మాటలజాలెట్లు వచ్చునో చూచెదను.

ధూమ్రా—[తనలో] నాపలుకు లీమెకు మనంబున సంతోషమును బుట్టించుచున్నవి. మగవారలవలె స్త్రీలు మనోగతాభిప్రాయములు శీఘ్రముగ వెల్లడింపరు. కాని పురుషులకు మోహోద్రేకమును బుట్టించు నభినయమ్ములను వ్యక్తీకరించుచు వారిమనంబుల నాకర్షించుచుందురు. [ప్రకాశముగా]

తే. గీ. నవ్వువెన్నెల నిగుడించి నళినశర వి
కారజనితాంధతమసంబుఁ గడలఁ జేర్చి
నావు వాక్సుధారసమున నాదుతాప
మడఁచి రక్షింపు మబ్జాక్షి ! యసురవరుని.

ఊర్వ—[తనలో] వినికించుక నాప్రతికూలాభిప్రాయమును వ్యక్తీకరింపవలయును. (ప్రకాశముగా)

తే. గీ. నేర్చికొన్నట్టిమాటల నేర్పువెల్ల
నిచటవిరజిమ్ముచుంటివి హెచ్చుచేసి
యమరవరు గెల్చు బలము నీయందు నున్నఁ
బోయి స్వర్గమ్ముఁ గొనుము నీ పూర్వులట్లు.

ధూమ్రా— (తనలో) ఇంద్రుఁడు తనకు గావించిన యవమానమును సహింపలేక వానినిర్జింపుమని నన్నుఁ బ్రోత్సాహపరచుచున్నది.
(ప్రకాశముగా)

తే. గీ. నాతి! నీకవమానమొనర్చినట్టి
పాకశాసనుఁ ద్రుటిలోనఁ బరిభవింపఁ
జాలుదును చేసెదను నమ్ము సారసాక్షి!
మూఁడుమూర్తుల నేనియు మొనయఁగలను.

ఊర్వ— (తనలో) దనుజపాంసనులకు దుడుకుతనమె యెప్పుడో బలమునందే యధికముగనే యుండును. (ప్రకాశముగా)

తే. గీ. ఆడువారలఁ జెఱఁబట్టి యడఁచుగన్న
దనుజనాథులచరితముల్ వినమె యన్న
కలిగియున్నంత భుజియించి కాలమెట్లొ
వెళ్ళఁదీయుము చెడిపోక వెతల వగచు.

ధూమ్రా— (తనలో) ఒకవేళ యింద్రునిచేత నేను పరాజితుఁడనయినచోఁ దనసౌఖ్యమునకును, నా ప్రాణమునకును, భంగమగునను నభిప్రాయము తరుణివాక్యములలో భావగర్భితములై యున్నవి.

(ప్రకాశముగా

తే. గీ. సంశయింపకు మబల మజ్జగములోన-
నెట్టునను గూల్చి యింద్రుని పీచమడఁచి
శచిని దాసినిగా నింతు సిద్ధరారి
పలుకులును చేతలును ఫలమ్ములు నొకండె.

ఊర్వ—(తనలో) ఈమూర్ఖునకుఁ బరేంగితజ్ఞానము బొత్తుగాలేదు. (ప్రకాశముగా)

తే. గీ. చెడకు క్షణభోగమాసించి, చెలులు నీవు
బందుగులునొక్క పెట్టున వజ్రివజ్ర
హతికిఁ బాల్పడిమడియుట యనుచితంబు
బ్రతుకఁదలతేని యింటిమార్గమునఁ బొమ్ము.

ధూమ్రా—వనితా! త్రింశత్కోటిదివిజులు నొక్కమారుగా మూఁగి నన్ను హతునిగావింతురనియు, నందుచే మనకు క్షణభోగమే సంభవించుననియుఁ బిదప నీమూలమున నాకుఁ గలుగు కుటుంబనాశనముఁజింతకు నీవు వగవవలసియుండుననియు నా నీ యూహ అకటా! ఎంత వెఱ్ఱిదానవుఁ

ఉ. ఎందఱు దానవోత్తములహీనపరాక్రమ విక్రమంబునన్
మందుని నింద్రునిర్జర రమారహితుంబొనరించి కానలన్
గుందఁగఁజేయు లేము; నవకోమలగాత్రివు యుద్ధసంగతుల్
డెందమునం దెలుంగక కడిందిభయంబు వహింతువంగనా!

ఆయింద్రుని ససైన్యముగా నిమేషమాత్రమున వజ్రకాలికోటితోఁ జిమ్మి స్వర్గపదమును సముద్రమునఁ గల్పెదను. నీవు జడియకుము.

ఊర్వ—ఎన్నిసద్గుణములున్నచో నీవాస్వర్గాధిపతి మిసధిష్ఠింప శక్తుఁడ వగుదువు.

మ. పరకాంతామణులన్ హరించియిటు దుర్వ్యాపారముల్ సేయుచో
దొర వెటౌదువు దానవేశ! సురనాథుం గెలిసేయంగ నీ
తరమా! సద్గుణరాసియాతఁడు జగత్పాలుండు, దైత్యోత్తముల్
మరణంబుం గని రెందఱో మును నున్మత్తాత్ములై పానిచేన్.

ధూమ్రా—చెలీ! యెంతచెప్పినను నీవెఱ్ఱిదానవు. ఇంతకుమున్న యింద్రుని జయించియు దయవహించి క్రమ్మఱ రాజ్యమునిచ్చి

వచ్చుట నీవెఱుఁగవా? ఇఁక శంకింపకుము. రమ్ము. కరమ్ములన్ గాఁగిలింపుము. జాగుసేయకుము. [భుజముపైఁ జేయిడఁబోవును]

ఊర్వ — (దూరముగాఁబోయి) ఓయీ! దానవా! ఎంతచెప్పినను బధిరునివోలె వినపించుకొనక యేమేమోపలుకుచుంటివి. నీపాండిత్యప్రకర్షమంతయు వినియోగించి నాపలుకులకు విపరీతార్థమును గల్పించుకొని పయిఁబయికివచ్చుచుంటివి. చాలు! అటునిలువుము.

చ. వనితలు లేరె నీకు? బలవంతముగాఁ బరనారినిట్లు కై
కొనిపఱుగెత్తివచ్చి, వనిఁగుందఁగఁజేయుట పౌరుషంబె? సీ!
ఘనబలశౌర్యధైర్యములు గల్గినవాఁడవయేని దివ్యులకా
జెనకి, తదీయరాజ్యమును జేకొనకీపని సేయుటొప్పునే?

ధూమ్రా — మనోహారీ! నీయందు నాకున్న ప్రేమాతిశయమును బరీక్షింపనెంచి యిట్లాడియుందువు. నీవు కాంతవు. అందునువార కాంతవు. అందును సురవారకాంతవు. మీచాతుర్యములుశ్లాఘ్యములు. మెచ్చితిని. అనురాగుఁడనగు నాకుఁగోపమేలపుట్టును. రమ్ము. (చేయిపట్టుకొని దగ్గఱకులాగును)

ఊర్వ — (తనలో) ఓహో! నేనెంతకఠినముగ మాటలాడినను ఈ మూర్ఖుడు హాస్యములక్రిందఁ బరిగణించి పైపైకి వచ్చుచున్నాడు. వీని నాగువిధమెటులనో తోఁపకున్నది. హా! పరాత్పరా! నాకు మానసంరక్షణ మొనర్పుము. (ప్రకాశముగా) ఓయీ! దానవ నాయకా!

ఆ. వె. సకలపూజ్యుఁడైన స్వారాజ్యపతిఁదక్క
నన్యనంటమెప్పుడు నవలఁబొమ్ము
గంటుతనముచేతఁ గాంతామణులఁగొంట
సర్వనాశహేతు వుర్విలోన.

ఇఁక నేనిబుద్ధి తెచ్చుకొని యావలకుఁబొమ్ము. (చేతినిలాగికొనును)

ధూమ్ర—(తనలో) అకటా! దీనికి నాయం దెంతటో యనురాగమున్నదని ముఱియుచు నింతదనుక నెంతయో మన్ననఁ జూపి, తెలివిహీనుఁడనైతిని. కానిమ్ము. ఇఁక దీనికి సరసకృత్యములు పనికిరావు. [ప్రకాశముగా]

ఉ. చెప్పితినింతదాఁక సరసీరుహనేత్ర? నయంబు మీఱఁ; నీ
వొప్పక నిన్నుబల్మి సుఖమొందెదు నంతకు దెచ్చినాఁడ, నా
తప్పిక యింతలేదు, పెరదానవుఁగావు, గ్రహించి యిచ్చెదన్
బప్పళిచీర; రాక్షసవివాహము లిట్టులకాదె యేర్పడన్.

(అని కౌఁగిటఁ గ్రుచ్చియెత్తి చెక్కిలి మద్దాడును)

ఊర్వ—[భయకంపితచిత్తయై]

ఉ. హా! పరమేశ! హీనరసిజాంబక! హా! నిజభక్తపోషకా!
యీపగిదిన్ సురారి నయహీనత నన్నుఁ బరిగ్రహించి, సం
తాపము గూర్చుచుండ, ఖలదైత్యహరుండవె యుపేక్ష దివిన్
జూపుట మేరకాదు; మధుసూదన! కావవె! రావె! బ్రోవవే!

హా! యీశ్వరా! ఆర్తరక్షకా! ఆపద్బాంధవా! త్వరగా రమ్ము. ఈఖలుఁ దుండగమ్ము లడంపుము.

[తెఱలో]

ఓ! దేవకాంతామణీ! జడియకుము. నిన్నురక్షించుటకు రంభాద్యప్సరోగణప్రేరితుఁడై విక్రమార్కుఁడు వచ్చుచున్నాఁడు.

ఊర్వ—[తనలో] అమ్మయ్య? నా మానప్రాణములు దక్కినట్లే. త్రిలోకజేగీయమాన పరాక్రమవిక్రముండగు విక్రమార్కున కీదానవునిఁ దుదముట్టించుపని సులభసాధ్యము.

ధూమ్ర—[ఆలోచించి] విక్రమార్కుఁడా! ఎవఁడువీఁడు! మానవనాథుఁడు కాఁబోలును. [ధైర్యముతో] వీని లెక్కసేయువాఁడెవఁడు? వాములు మ్రింగు సాములకుఁ బచ్చగడ్డి ఫలహారమన్నట్లున్నది. వీఁడు నాతోఁ బోరనెంచుట. రానిమ్ము, వానినిఁ గడతేర్చిన పిమ్మటనే యీసుందరినిఁ గూడెదనుగాక.

విక్ర—[ప్రవేశించి]

శా. ఓరీ! మోరక! నారులంబోమి మోహాంధకారంబట్టి, దు
ర్వార ప్రౌఢిమఁజూపనెంచితివె! నీ ప్రాగల్భ్యముల్ చాలు! సీ!
ఘోరారాతివిముక్తక ఠవిలుఁరద్గోత్రా హస్తాంబుజ
శ్రీరాజత్కృతిశోభమాననిశితాసిన్ నిన్నుఁ జెండాడెదన్.

ధూమ్రా—(చెప్పవాల్పికచూచి తనలో) వీనిమొగలు మస్తిష్క
పూరితము. చూచుటకుఁ గన్నులపండువుగానున్నది.

విక్ర—మూర్ఖా! మాటలాడవేమి?

తే. గీ. పౌరవనితావిహారమ్ము చోరవృత్తి
మెలఁగునీకెట్లులభియించు నొలఁతివిషము
విడువకాగడములుసేయఁ గడఁగుదేని
తలనుఛక్కునవేయి ప్రక్కలుగఁజేతు.

[కరవాలమును ద్రిప్పును]

ధూమ్రా—[నవ్వుచు] అగ్నిఁ బడాయు శలభంబుపగిదినున్నది నీరాక.

విక్ర—[రోషముతో] ఓరి! నీదుర్మద మిప్పుడు నన్నుప్రట్టించినను
మత్కరవాలప్రహరణముల గ్రిందఁబడి విలవిల తన్నుకొనునపు
డేమ్పుగామారునులెమ్ము.

ధూమ్రా—ఛీ! తులువా! విడిసిపడకుము. [రోషముతో]

క. ఓరీమానవపశువా!
కారుల్ ప్రేలకుము నిన్నుఁ గాలునివురికిన్
జేరఁగఁబంపెదఁ ద్రుటిలో
నేరదమువచ్చికావ నెంచిన విడువన్.

"తప్పుచేసితి"నని పాదములంబట్టుకొనుము, నిన్నుక్షమించెదను
నీకు మరణకాలమాసన్నమై యున్నయెడల నాతో యుద్ధమునకు
సిద్ధపడుము.

విక్ర—సెహబాస్ ! సన్నిహితమైన మృత్యువునుఁ గనుఁగొనఁ జాలమి నిట్లు వదరుచున్నావు. బ్రతుకఁదలఁచినచో నీయుచ్చరనిట డించిపొమ్ము. కాకున్న బ్రాణములందాశవిడువుము.

ధూమ్రా—ఓరీ ! నరాధమా ! నిన్నుఁజంపినచో నాకుఁ బూర్ణాహారముకూడ లభింపఁగలదు. నీయట్టి మానవాధములెందఱో యిదివఱకు నాకుక్షినిఁబడి జీర్ణమైపోయిరి. ఇన్నియేల ?

ఆ. వె. దేవపతియె విజితతేజుఁడై పరుగెత్తె
మనుజుఁడేమిలెక్క దనుజవరున
మూలవిగ్రహములు ముట్టెత్తుకొనుచుండ
నుత్సవంపుబొమ్మ లూరుసనునె?

విక్ర—ఓరీ ! నదురుఁబోతా ! నీమాటలిచ్చటసాగవు. నీకెంతబలమున్నను నీదుష్పరివర్తనమే నిన్ను విగతాసుని: జేయఁగలదు. మీదానవకుల పాంసనుల వగ్గ లెవ్వరెఱుగరు ?

ఆ. వె. కాఱులఱచియూరు పేరును లేకుండ
యమపురమ్ముసేరి రసురులెల్ల
బ్రతుకనట్టిబిడ్డ బారెడన్నట్టుల
హెచ్చులెన్నొపల్కి చచ్చుచుంద్రు.

ధూమ్రా—ఓరీ ! ప్రేలరీ ! దుర్గర్వప్రేరేపితుఁడవై నిష్కారణము చెడిపోకుము. బ్రతికియుండిన బలుసాకుఁదిని బ్రతుకవచ్చును. ఒకవేళ కాలవశమున నన్నుజయించి యీబోగముతొత్తును గాపాడినచో నీకువచ్చెడు పేరుప్రతిష్టలెవ్వి? కొలఁదినెఱుంగక ధీరులపై దలపడకుము.

ఆ. వె, ఇంద్రకులిశమునకు నీడంటినీహాని
యింద్రునకు సముఁడ వీవుఁగావె ?
వానియట్లుపోరఁ బరిభవంబునుగాంచ
తలయుగాక జయము వడయుటెట్లు.

విక్రి—(కోపముతో) సీ ! ఖలా మదోన్మత్తుఁడవై అంగనాజనముల బాధింపఁబోడఁగియు నింక మాటలాడ వేమి ?

ఆ. వె. గొంటుతనముచేతఁ గోనులీజనముల
గొంటకాదుసమర కోవిదుండు
వీక్రిమార్కుఁడిదిగో వీక నిన్ జంపఁగా
వచ్చినాఁడురమ్ము వ్రిచ్చునిపుడు.

నాయుధుండవై యుద్ధమునకువచ్చెదవో, యిట్టియపరాధ మెన్నడును జేయనని శరణంబుజొచ్చెదవో, తెల్పుము.

ధూమ్రా—నరాధమా ! నీకా, త్రిలోక జేగీయమాన పరాక్రమ దక్షుండగు ధూమ్రాక్షుండు శరణంబుజొచ్చునది ! ఇదే యుద్ధ సన్నద్ధుఁడనై వచ్చెదను. రణభూమికిరమ్ము. [అని నిష్క్రమించును.) (ఊర్వశి చెలులతో కలిసికొనును.)

విక్రి—వారిజాక్షులారా ! నేనాదనుజహతకునిఁ బరిమార్చి ఇప్పుడే వచ్చెదను. నేవచ్చువరకామహీరుహచ్ఛాయను వసించియుండుఁడు.

(అని నిష్క్రమించును.)

రంభ—(ఊర్వశినిఁగౌఁగిలించుకొని) ప్రాణసఖీ !

శా. క్రూరాత్ముండగు ధూమ్రనేత్రుఁడు నినున్గొంపోవ భీతాత్మవై
నారీరత్నమ మమ్ముజేరి యడలోన న్నెంతజింతించితో
భారంబై ఖలుభీతిమూర్ఛవడితో బాపాత్ము నిందూచితో
ధీరత్వంబున దుష్టదానవుని యెత్తీరున్నమర్ధించితో.

విక్రి—(ప్రవేశించి) అంగనామణులారా !

గీ. దనుజహతకుఁడు హతుడయ్యెఁదదనుచరుల
తోడమీరింక నిర్భీతితోడనిందు,
స్వేచ్ఛవిహరించి సురపురి జేరబొంటు
నసి జాక్షినిఁ దోడ్కొని సంతసమున.

ఊర్వ—[సంతోషముతో]

ఉ. వనమునదిక్కులేక సురవైరికరమ్ములఁజిక్కి భీతనై
కనులను నీరుగార్చుతఱిఁగాచి మహోపకృతిం బొనర్చుమీ
ఘనకరుణారసంబుననఘా! కొనియాడ దరంబె నాకు? నె
మ్మనమునసంతసించుచు నమస్కృతిఁ జేసెద రాజచంద్రమా.

[నమస్కరించి] దేవా! యీ దాసురాలెల్లప్పుడును మీయాజ్ఞానుబద్ధయై చేతనగుపని లొనరించుచుండును. మీకాయాసము గలిగించినందులకు మన్నింపుఁడు.

విక్ర—దివిజకాంతామణీ! నీవు నన్ను నుతింపఁబనిలేదు. నరపాలురకు దుష్టసంహారమును, ఆర్తరక్షావనమును, అవశ్యకరణీయములు. నావిధి నేనొనర్చితిని. కాని మెప్పునకుఁగాను.

రంభ—రాజచూడామణీ!

గీ. క్రూరదనుజుని పాల్జేసి నారిమణిని
గానవేయందు నీపాదకంజములను
వ్రాలినంతటభయంబు, బరగనొసఁగి
సఖినిమముగూర్చి ఖలుదూల్చి సాకినావు.

మాయెడ దయార్ద్రహృదయులరై దేవరవారు కావించిన మహోపకారమునకు ప్రత్యుపకార మేమియొనర్పగ మాయనిలజ్జ పడుచున్నవారము.

విక్ర—ఇందు మీరు లజ్జపడవలసిన పనిలేదు. ఆర్తజనరక్షణము మాకవశ్యమాచరణీయముగదా? మీరింతగా వేడుచుంటిరిగాన సమయమారసి నన్నొకపరియాయింద్రలోకమునకుఁ గొనిచని యందలివైభవంబులఁ గనఁగఁజేయుడు. మీకు గావింపందగు ప్రత్యుపకారమింతకంటె వేఱొండు నాయెడ గానఁబడదు.

రంభ—శిరసావహించి తప్పక యొనర్తుము.

విక్ర—మంచిది పోయిరండు.

[రంభ మొదలగువారలు నిష్క్రమింతురు.]

విక్ర—అక్కటా! నాకిప్పుడు దాహబాధ మిక్కుటమై బాధింపుచు న్నయది (దిక్కులు పరికించి) అల్లదే! ఈసమీపమున మున్యా శ్రమ మొండు గాన్పించుచున్నది అయ్యెడకరిగెదనుగాక (అని నిష్క్రమించుచున్నాడు.)

2 వ రంగము, ఆశ్రమము.

[ఋషి, ప్రమదయనుకుమార్తెతో ప్రవేశించును.]

ఋషి—సీ. ఏదివ్యతేజ మీ యీజగత్సృష్టికి
మూలమైయొందెనో మహిమగాను
యేకాంతివైచిత్ర్య మీజగద్రక్షకు
మూలమైయొదవెనో ముదముగాను
యే ఘనువైభవం బింపుమీరంగ లోక
పాలకులకు నెల్ల మూలమయ్యెనో
యే మహనీయుని యింపుమీరంగ లీల
మోక్షమార్గంబున కెంగ మూలమయ్యెనో
గీ. అట్టి సర్వేశ్వరుండు నాదిదేవు
డవ్యయుండనాద్యుండు జగద్ధితుండు సతతము
నామనమ్ము దయసల్పి యానందముగ
గోరి భజియించెదనుగాక కోర్కె దీర.

విక్ర—(ప్రవేశించి) దాహశాంతిపొందెద నీయాశ్రమమున ప్రవేశించి పోదమునివచ్చునప్పటికి దు కామినీమణియొక్క చెంతగూర్చునియు న్నది. యిప్పుడు నేను లోదదరపడి తొందరగుంట పాడిగాదు. కొంతవడి యిందునిలచి సమయమారసి మహానుభావుని దర్శిం చెదను గాక. (చాటునిలచును)

ప్రమ—తండ్రీ! నన్నేటికి నేను ఫలములకై చనవలదనియానతిచ్చితిరి?

ఋషి—కుమారీ! ఇదిఘోరారణ్యంబు. స్త్రీజనసంచారార్హంబు గాదు. అందునను.

చ. చెలువగు మాావనంబుఁగల చెల్లవు కాననసీమలోఁ గిరా
తులుమృగయుల్ నృపాలురును దుష్టనిశాటులుం దుర్మదాంధులు
జ్వలఘనఘోరజంతుసముదాయము ద్రిమ్మరు మాటిమాటికిం
జలమునఁబోకుమీాపురుష సాహసమున్దెలియంగశక్యమే.

ప్రమ—జనకా ! పురుషులు సాహసవంతులై చేయునదియేమి ?

ఋషి—

చ. ఎఱుగవుచిన్నదానవొక యింతయుదూరపుదృష్టిలేదు నీ
కరయఁగ ? నింతనేనుడువగావలసెన్ దనయా ! యొకింతనీ
సరణిమనంబునందున వెసన్ బరికింపకపోవుదేని యే
తెరినెటుసంభవంబగునొ తల్లి ! యెఱుంగగరాదు నెమ్మదిన్.

కావున నింతటినుండి యాశ్రమంబున వసియించియుండుము

ప్రమ—తండ్రీ ! జవ్వనినగు నాకు పురుషులవలన నపాయము సంభవించుననికదా మీాయభిప్రాయము ! ఇటువినుఁడు.

శా. రాజీవాక్షునివేడి సారధిగ సంగ్రామస్థలిన్ దానవ
వ్రాజశ్రేణినడంపనేగుతరి సత్రాజిత్యశశ్వోభి ఘో
రాజిన్మార్చిలుటన్గనుంగొనియు సాంద్రమైనకోదండమున్
రాజీవాక్షుకరంబునన్గొనియు వేమ్రుందింపదేదైత్యులన్.

సీ. వరమనోబలమున వైదర్భి యదువల్లి
భుజునిజభర్తగాఁ బొందలేదె
ఘనభుజాబలశౌర్య మునను మైధిలిశత
కంఠరావణుని జక్కాడలేదె
ఉరుతరప్రతబలోద్యోగసంపద నన
సూయత్రిమూర్తులఁ బాలుగొనదె
మహితపాతివ్రత్య మహిమసావిత్రిని
ర్భయవృత్తిమృత్యువుం బావలేదె

గీ. వీరలే కాదు పలువురు వీరమాత
లీధరాతలమున నెందఱేనిఁగలరు
పురుషుల్ వీరవరులని పొంగి బోర్ల
పడినట్లెంతసంతసపడగ వలయు.

మఱియు.

చ. తలచినయంత కార్యమును దప్పక జేతురు ధాత్రి బూరుషుల్.
మెలఁగఁగఁ జేతు రాజ్ఞలను మీఱియు సాహసవిక్రమంబునన్
గలన నెదిర్చిపోరి రిపుకాండములన్దునుమాడిఖ్యాతి నీ
యిలధరమూని యేలగలరింతులు పూరుష పాళిమిన్నగన్.

విక్రి—ఏమి ! ఈ కాంతామణి వాక్యపటిమంబు.

గీ. పురుషులన నెంతచులకన పొలతిచేసె
కాంతెకింతటి దృఢశక్తికలిగియున్న
ధరణిపతినయ్యు నేమునిక్కరణినిచట
వినియు నూరకయుండుట వెఱ్ఱికాదె ?

ఎట్టులేని యీరమణిని సతిగానే వడసి స్త్రీసాహసమెట్టిది తెలి కనుగొనెదఁగాక [అని నిష్క్రమించుచున్నాఁడు.]

ఋషి—అమ్మా ! మంచిసామెతలను చెప్పనేరకొంటివి. చాలు చాలు. ఇంకనిట్టివంటి మాటలను కట్టిపెట్టి నావచియించినరీతిని మెలంగుము.

ప్రమ—తండ్రీ కోపపడకుము. సర్వము తెలిసిన తమకేను చెప్పునది కలదే. పురుషులుసాహసవంతులనిన, నింతవచించితి క్షమింపుడు,

ఋషి—మంచిది. లోనికింజనుము.

(యిరువురు నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయాంకము.



శ్రీ

దక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః.

శ్రీ సాహసనాటకము.



తృతీయాంకము.

[ఉద్యానవనమునందుగల మందిరము]

(ప్రమద ప్రవేశము.)

ప్రమ —

మ. అకటా మోసముగాఁ గనంబడు వివాహంబుం జొచు నమ్మింపి క
త్రికిఁ గట్టించెద బాసికంబు నిక మంత్రోక్తి నాపాస హా స
ర్మకు దక్షించెద నాస్వబంధువుల దూరింపైతి నర్థ్యాపదా
వికలత్వంబునఁ జెందితిన్ జని సుధాపిండాభోవా హ్యక్రగా.

ఉ. ఏనిట కేగుదెంచి పదునేను దినంబులు పోవుదెంచెదా
మానవనాథురూపము మనంబున ధారణ ధన్యుఁడైన యా
గానవినన్మదీయమగు కర్మఫలంబది యే మొక్కొ నా
మానము ప్రాణమానిని గ్రమంబుగఁ గాచితి దైవసాక్షిగా.

అక్కటా! నాకెట్టియిక్కట్లు సంప్రాప్తమాయెను. (చిత్ర
ఫలకము జూచి)

సీ. రతిరాజు గెల్చు నీరామణీయకమెన్న
తొఁగరాజు నేలు నీనగుమొగంబు
నానూగుమీసాల నలికట్టులలసీనుఁ
బువ్వు రేకులసారు బోల్పవచ్చు
యుగములగా వింప నగువీని బాహువు,
లబ్జంబులొనరింప నగును కరులు

తడముసుంగవు పిల్లలఁ జెడఁగ నబురడించు
కలువరేకుల సోఁకు కన్నుఁగవయు
గీ. కలికి చిత్తరువందున వెలసియున్న
ప్రాణనాథుని మృదుపదాబ్జముల నెవ
గాంచి సుఖియించు భాగ్యంబుఁ దొలఁగఁద్రోసి
కలతఁ బాల్జేసెనఁ గటా! కమలభవుఁడు.

ఛీ! నాజన్మము.

ఉ. పువ్వులు కానినవ్వఁగనఁ బోలెడు సీతఁ గూడ లేని నా
జవ్వనమేల కుల్కు గల చక్కదనంపు సొయ్యల నయ్యయో
యివ్విభవంబదేల మఱి యీనవరత్నవిభూష లేల హా!
గవ్వకుఁ జేయునే యడవిఁ గాచిన వెన్నెల లయ్యొ నాగతుల్.

[అని మూర్ఛిల్లి కొంతవడికి లేచి] ఇచ్చటనుండినచో విచారము మఱింత యెక్కువయై మానసము దహింప సమకట్టును. కాన, అందందుఁగల లతావలయంబులఁ దిలకించి కాలము బుచ్చెదగాక [అని నిష్క్రమించుచున్నది]

(విక్రమార్కుఁడు ప్రవేశించును)

విక్ర— సతులు సాహసవంతులనియు, పురుషులు కారనియుఁ బలుకుట కల్లగదా. ఈసతిమణిని వినోదార్థముగా నీయుద్యానవనమునఁ గలమందిరంబున నొంటిగా నుంచియుంటిని మఱియు

చ. వరుగనిఁ గన్న నమ్ముకొని వచ్చిన యాసతి [illegible] దీ
తరివి! వనంబునందు మదనార్తిఁ బట్టగఁ [illegible]
దరుణఫలాతిశోభలను [illegible]
బిరబిర వచ్చి జారిపడు [illegible].

ఇంకనీ సతిని పరోక్షమునఁ బరితాప పఱచిన పిదప [illegible] తోఁ బవర చేదను! [అని [illegible]]
[illegible] యుండెదను [illegible] చెప్ప [illegible] యొక్కింత పిలచి చూచెదనుఁగాక.

మ. ప్రమదా! నిర్మలచిత్త, సర్వగుణసంపద్వంద్య స్త్రీరత్నమా,
విమలా, రూపరతీసమాన, విలసద్విద్యాసమగ్రా, మహో
త్తమ, విజ్ఞానఖని, మనోజనితసంతాపౌషధ ప్రాయ, నీ
కమనీయాకృతినేత్రగోళములఁ జిక్కంబట్టితిన్నిత్యమున్.

[అని మరలపరికించి] యీభవనంబున నారమణీమణి కానరాక యున్నది యొకవేళ యిందుగల లతానికుంజముల దిలకింపనేగియుం డెనేమొ పోయికనుఁగొనెదగాక [అని చనుచున్నాడు.]

ప్రమ—[ప్రవేశించి]

చ. ఉరుతరశోకభారమున కోరువలేక విషానలాదులన్
మరణము గాంతుమన్నను సమాగమకాంక్షబలిష్ఠమయ్యె నే
తెరువునుగానరాదు మఱిదిక్కును లేదిఁక యేమిసేతు భూ
వరునకునాపయిన్‌గరుణభావమునన్ జనియింపకుండుటన్.

విక్రి—(ప్రవేశించి) అందందుఁగల లతావలయంబుల పలుమారు పరికించి యిందరుదెంచితి నిందును బరికించెదఁగాక [అనిఅటుని టుచూచి ప్రమదనుగాంచి] అల్లదే, భాసురాంగి చెక్కిటచెయిఁ జేర్చి యేమోవిచారించుచున్నట్లు కన్పడుచున్నది. అహా! ఈమో హనగాత్రి యాకృతి జగత్రయము నాక్రమించుచున్నయదే!

ఉ. కన్నదికాదు వున్నదియుఁగాదు జగంబుననిట్టిసోయగం
బెన్నఁగఁబన్నగాంగునకునేనియు నీయొరవున్న బావురే,
కన్నులుకల్వల న్వాడి వికాసమువీడగఁ జేయునట్టి యీ
యన్నులమిన్న విమ్మశిరు నారవసాయకమట్లుతోఁచెదన్.

మఱియు.

ఉ. ఈసతివక్కనుండిన మహేంద్రునివైభవములు యీమనో
లాసినితో ప్రసంగ మిసుమంతయు సల్పినఁ బందితాళి స్వా
వాసమటేల యీయువిద బాహువులందునఁ జిక్కఁగల్గినన్
వేసవి శీతమౌను తగ వేసవియైదగు సీతమెప్పుడున్.

సారసాక్షి యేమో మాటాడఁబోవుచున్నది. ఈపొదరింటడాగియుండి రమణి మనోగతిం గనిపెట్టెదఁగాక (అని అట్లుచేయుచున్నవాఁడు)

ప్రేమ——నాధా! అబలనగునన్నిట్లు చిక్కులు పెట్టుటఁదగునా! నిన్నే దైవంబుగా నెన్నుకొనియున్నదానను.

ఉ. చిలుకలపల్కులెల్లఁ జెవిఁజిల్లులు సేసెడుకోయిలల్గడున్
గలఁచెడు డెందము, న్భసలకాండముజుమ్మని మూగిరేగిన
న్నిలువఁగనీయకుండెఁ గరుణింపుము యుష్మదుదారసత్కృపా
కలనఁదలిర్పనించుకయుఁ గానిసహింపను మారుధాటికిన్.

చెట్టు నీడంగాంచి నీవేయని పలవించుచు నిమసంబులు యుగములుగా నెంచునన్ను విడచియుండుటపాడిగాదు.

చ. అనలముభంగివుప్పరజ మల్లనలేచి మరుద్గణంబుతో
డనసమానమైననుఁ గడంక దనూలత నెల్లమాడ్చెడుం
గనుఁగొనవేమినన్నిటులఁ గారియవెట్టెడునట్టిమీనకే
తనుపరివారముంగలసి దాడియొనర్తువె నీవు వల్లభా!

విక్రి——ఇక్కాంత నిక్కంబగునను రాగమే నాయందుఁజూపుచున్నది. సమీపించి నాయింతికి సంతోషము గలిగించెదనుగాక. అహా, ఏమంటిని! మనమా! ధైర్యమునవుందుము. స్త్రీలవలెనే చేలతనముం జూపుటతగదు.

క. వలపింతురు విలపింతురు
తలపింతురు సతులుపురుష ధర్మముచెడ నిం
తులుమాయలఁబడఁ గూడదు
బలమరిమగవారలెన్ని భంగులఁ దలపన్.

అదియునుఁగాక,

గీ. పావకజ్వాలలను భోలువడతులరయ
మానవులదైన చంచలమానసంబు

వెన్నముద్దసమంబు గావింపవచ్చు
గానియగ్నినిఁగనివెన్న కరఁగకున్నె.

కావున నింతట నామానసంబు దృఢపరచుకొనియెదఁ గాక.

మ. మనమా, నీవొనరింపఁబూనిన పనల్మాన్యత్వము న్సైందవుం
డనితాంతప్రియదావచోగరిమ వేడ్కన్లేని యమోహాబ్ధిము
న్గినవాటిల్లుదురంతచింతలు మదిన్జింతించు ధైర్యంబుఁ బూ
నినసౌఖ్యంబుఘటిల్లుకీర్తి మొసగు న్నిర్నిద్రభంగిన్గతుల్.

ప్రమ—అయ్యో, దైవమా, నాజన్మయంతయు నిష్ఫలంబు సేయ నెంచితివా, హా, నాథా,

ఉ. అందముఁ జందమున్వనమునందునఁగాసిన జ్యోత్స్నయట్ల యెవ్వ సీ
యందునలగ్నమైన హృదయంబును శోషిలకుండఁ జేయ నా
కెందుదరంబుగాదు హృదయేశ్వర, నిన్నొకసారిఁజూచి నా
డెందమునందుఁగల్గిన కడిందివిచారముఁ ద్రోచివైచెదన్.

చ. నినుబతిగావరించియు జనింగడుబాముల నొందుచున్న నా
తనువ్రుధరిత్రిమీఁదను వ్యథంగనెనన్నువట్టియూడికం
గొనుటకు నీవెకారణము కోమలినిట్లలయింపఁజెల్లునే
యనుచుదలంపవేమి కరుణాంబుధివై నిరత్నప్రమోదివై.

రెక్కడిక—ఏమి; నాకాడికలుగూడఁ జుట్టునుంటివిగా, సేబుసేబు స్త్రీలెంతటికైననుదగినవారు. విరహావేదనాభరంబున భర్తృదూషణము సేయుచున్నావా, ఎందఱినో విరహిజనంబుల చారిత్రంబులును వర్తనంబులును వింటినిగాని చంద్రుని మలయానిలంబును, శుకంబును, పికంబును, మన్మథుని నుపాలంభనము సేసినట్లు భర్తనుఁగూర్చి యుపాలంబనసేయు నీయట్టిగరితలంగాంచియుండ లేదు. అద్దిరా, తేటదేట జుట్టును, అందున్నగొళ్ళునన్ను సర్వోక్తియువిదలయందుఁ బూర్ణముగాఁజెల్లునని.

ప్రమ — బ్రహ్మదేవుఁడు సుందరీమణులకు విరహవేదన పెట్టిపోఁడు గానిపుట్టినతోడనే విషము పెట్టినను జాలబాగుండును. అయ్యో ! నాకు మతిపోవుచున్నది. నేనే విరహవేదన ననుభవించుచుంటిననియందఱి స్త్రీరత్నములకును దీనినే గట్టిపెట్టుచున్నాను. కాదుకాదు నాకొక్కదానికే.

ఉ. ఎన్నఁడు నీముఖంబుగని యింపుగఁ గాలము వెళ్ళబుత్తునో
యెన్నఁడు నీదుపల్కువిని తృప్తినిఁగాంచుచు సంతసింతునో
యెన్నఁడు నీదుకౌఁగిట నహీనసుఖంబులఁ బ్రొద్దుపుత్తునో
యెన్నఁడు నీదుమన్ననల నెంతయు గౌరవమందియుందునో.

నాకంతటి భాగ్యము లభించునా ! యీకొరనోములనోచిన నిర్భాగ్యురాలనగు నాకా మహారాజ సందర్శనమైనను కాదు.

ఉ. కమ్మనిపూవుదేనియల కారుజలంబులపోల్కి యయ్యెడం
గమ్మనిసత్ఫలంబులు మనమ్మునకున్ వగటయ్యె నాదు నే
త్రములు బాష్పపూరమునఁ దద్దయునంధములయ్యెఁ గట్ట చి
త్రమ్ము ఘనమ్ముగాఁగను వెతంగనుచుండ నిఁకేమిచేయుదున్.

విక్ర — ఒకసారి నాసందర్శనముఁగలుగఁజేసి యీయింతిని సంతోషపరచి పిదప చిత్తవృత్తినరసెదఁగాక (అని పరిక్రమించుచు) బాలకన్నను జాలిగుండెగల నేనెట్లీమొసాహసంబుఁ బరీక్షింపఁగలను.

మ. ప్రమదారత్నమునన్నుఁగూర్చి విలపింపన్నింతియొక్కింత చి
త్తమునం బెట్టకయున్నవాఁడ నిదపెద్దల్మెత్తురే విన్న న్యా
యముగాదంగన యంగలార్చిన సహాయంబీయఁబోకుంట నో
ప్రమదా ! చింతమునొంగ బోకుమిదె నీప్రాణేశు డన్వచ్చెదన్.

ఏమి ! నిజముగా నాకు మతిభ్రమణము కలిగినది. కాకున్న నింత బేలతనముగా నానోటినుండి యిట్టివాక్యములు వెలువడునా ! ప్రచ్ఛన్నముగానే యీమెను బరిలపింపఁజేసి పిమ్మట యెదురుపడఁగాక అటులకానిచో,

చ. తలచినకార్యములెన్నైనను తప్పని పెద్దలు నిందసేతురే
వలననుఁ గీర్తిరాదు గుణవంతులుదాంతులు శాంతులైన వా
రలసభలన్నెలంగుటకు రవ్వఘటింతురు ఘోరపాపక
ర్మలగతిసంభవించు కలుములెడుఁగామిఁ గోరువారికిన్.

ప్రమ—అక్కటా ! ఈసంతాపము భరించుట మిగుల దుస్తరముగా నున్నది.

సీ. నలువముఖంబువాకిలిఁ జేసికొనినంత
తానందమునఁ దేలునట్టివాణి
శౌరివక్షమురచ్చ చావడియొనరించి
నట్టునసలి పెడినట్టిలక్ష్మి
భూతనాథుశరీరమున సర్థముంగొని
యతులితైశ్వర్యంబు లందుగౌరి
ఇననీఁబాయక మోదమునఁ గనుభక్తితో
నంటిద్రిమ్మరుచుండు నట్టిఛాయ
గీ. ఎట్టిపుణ్యవ్రతంబుల నెసగఁజేసి
నారలో ! యుటివేలుపుటాండ్రునాడు
భర్తదోడ్తెచ్చి సంతోషపరచిరేని
నిత్యపూజాభిరతివారినిందలంతు.

విక్రి—నాయందుగల యనురాగమును దేవతలతో శపథము సేయు మూలమున స్ఫుటముచేయుచున్నది. ఇంక నే తడయుట పాడిగాదు

చ. పరిణయమైనదాదినిను పంచశరాహతి కొప్పగించి యీ
కరణిఁగృశింపఁజేసి కడుగాసిలఁజేసిన మూర్ఖచిత్తుఁడో
సరసిజనేత్ర నీకడకు సత్యగుఁడై చనుదెంచె వీనినీ
గరుణననుగ్రహించి యెటుగా బరికించెదో నీదె భారమా.

ప్రమ—(చూచి లజ్జాభయంబునఁ దనలో) ఆహా ! నేనిదివఱకున
బొగడిన వేల్పుల

ఇన్నిదినంబులకు నాయెడ ప్రాణేశున కనురాగ ముత్పన్న మైనది. ధన్యనైతిని. నాథా ! నమస్కరించెదను.

విక్ర — శుభమ్ముగామ్ము ! కళ్యాణీ !

చ. తళతళలాడు చెక్కులు సుధారసపూరములైన యోష్ఠముల్
మిలమిలలాడు దేహము తమిస్రముబోలు శిరోజముల్ మహా
ఖిల నెదిరించు ముంగురులు శశిఖండబోలు ఫాలముల్
జలజములన్ హసించు నయనంబులు రూపము మారె నక్కటా.

మఱియు —

ఉ. బంగరుకుండలో కనకపర్వతయుగ్మము బొంగరంబులో
రంగగు చక్రవాకములొ రామయురోజములంచు నాత్మలో
బొంగెడినాడు నీవిక్రృతపుంజము బంతులతీరు విస్మయం
బుంగలిగించె హా ! విరహముల్ ప్రళయాగ్నులొ నాపవహ్నులో.

దేవి ! నీవిట్లు మిక్కిలి కృశించియుండుటకు గారణ మేమి.

ప్రమ — దేవరవారి వియోగమే యింతకుఁ గారణము.

గీ, ఎప్పుడు నీదర్శనంబగు నెప్పుడు నీదు
కాయసంస్పర్శనంబునుఁ గాంతునంచు
చాల ప్రేముడి స్వాతివర్షంబునకును
ముత్తెపుం జిప్పవోలెను మురియుచుంటి.

విక్ర — ప్రాణేశ్వరి ! దూరమున నిలువనేఁటికి సమీపమునకుఁ జను దెమ్ము. (అని కరమును బట్టి చెంత గూర్చుండ పెట్టుకొనుచున్నాడు)

ప్రమ — (ప్రక్కన కూర్చుండి) ప్రాణేశ్వరా ! నేనుగదా ధన్యనైతిని కాని

మ. ప్రమదారత్నము సత్యభాషిణి జగద్భద్రైక చారిత్ర ని
త్యము నీ పావనసాహచర్యవల నాత్మన్నియోగించు నీ
రమణీసంఘ భవత్సతీమణి సారంగాక్షి సత్యవ్రతన్.
బ్రమునన్వేరుగ నెంచితో విడచితో బాంధుత్వసంబంధముల్.

విక్ర—తరుణీ! గతించినదానిమాట దలంపనేమిటికి బిసప్రసూనం
బుఁ బోలు నీహస్తంబు నాహస్తంబునకుం దాకఁగనే నాతాపం
బించుక శాంతించినది (సతిగండఫలకంబున దనమోము జూచు
కొని) సుదతీ! నాముఖంబునంగల తిలకంబు కరఁగిపోయినది
కారణమేమో తెలియునా!

ప్రమ—(సిగ్గుపడి) మీకెట్లు తెలిసినది.

విక్ర—నీచెక్కుటద్దంబులఁ గానంబడియె.

ప్రమ—నాథా! నాకనురెప్పలు మిక్కిలి వాచినవి సుండీ!

విక్ర—నీ కెట్లు గోచరించెను.

ప్రమ—మీకరదర్పణంబునం జూచుకొంటిని.

విక్ర—[స్వగతము] ఈనిపుణురాలు నాకెంతగా బ్రత్యుత్తరమిచ్చినది

ప్రమ—నాథా! ఈపూపుటీరంబెంతరమణీయముగా నున్నదో పరి
కింపుఁడు.

క. అళిగీతంబులు మందా
నిలలతికాశబ్దములు వినిర్మలఘనశా
ద్వలచిత్రకంబులును మం
గళసన్నాహమున నీయుగాతవు వెలయున్.

విక్ర—సుందరీమణీ! శోభనదేవతా మందిరంబులన నివియేకదా!
కావున మనమిందు బ్రవేసింతిమురమ్ము. [అని చెయ్యిపట్టుకొని
కలకంఠకంఠీ!

చ. అనటులఁజూచినం గిసలయంబులఁజూచిన మల్లెమొగ్గలం
గనినను బుష్పగుచ్ఛములఁగాంచిన బుష్పమరందముల్ కనన్
వనితరొ! నీదునూరువులుఁ బాణులు దంతములుం గుచద్వయం
బును నధరాధరంబునుఁ బరిమోదముసన్ స్ఫురణన్జనించెడున్.

ప్రమ—మనోవల్లభా! ఇందుఁ బ్రవేశింతమా!

విక్రి—ఆహా! అట్లనే ప్రవేశింతము మానినీమణీ! ఈతరువు నీలతా
మల్లిక యెట్లు పెనఁగొనినదో చూచితివా!

ప్రమ—ఏది ఎట్లు పెనఁగొనినది.

విక్ర—ఇదిగో నిట్లు (అని కౌఁగలించుకొనఁబోయి పూర్వప్రతిజ్ఞ
న్స్మరించి) ఆహా! మారుదారింబడితిని. స్త్రీమోహపాశబద్ధులై
పురుషులు తమ ప్రతిజ్ఞల నిట్లే పాడుచేసికొందురు. దైవము
నాయందుఁ బ్రేమగలవాఁడగుటచే బ్రదికితిని.

ప్రమ—ప్రాణేశ్వరా! మనమున నేదియో విచార మించుక గలిగి
నటుల ముఖభావము సూచించుచున్నయది. దాసురాలి వలన
నపరాధ మేమి కల్గినది.

విక్ర—సుందరీ! నన్నంటకుము నీయందుఁ గలప్రీతిన నెఱవేరు
దనుక నిన్ను పరిగ్రహింపకూడదు.

ప్రమ—నాయందేమి తమకు ప్రతిన కలదు?

విక్ర—చెప్పెదను వినుము.

చ. వనితరో! పూరుషావళిని వ్యర్థులఁ జేసి సతీహితంబు లే
ఘనమని సాహసంబునను గాఢమదంబున యున్నసీవు ని
జనకుని చింతనిల్పి వనజాక్షిరొ పల్కినపల్కులంతటన్
జనియెనటంచు నెంచితివొ చయ్యనఁ జూపుమ సాహసంబొగిన్.

ప్రమ—మనోహరా!

ఉ. చిన్నతనంబుచేతనటు చెప్పినపల్కులు పాడిసేతురే
మన్ననసేయుభర్తలె క్రమంబుగఁ జూపకయున్న నన్నలే
తెన్నున గౌరవింతురు! సుధీశ్వరవర్య కలంకమాని యీ
యున్నలమిన్ననం బ్రమద నారడిసేయక యేలుకొమ్మికన్.

విక్ర—

శా. ఇంతీ! యెక్కడిమాటలివ్య వినకన్ హీనాత్మగా నెంచితో
పంతంబుల్ కడముట్టకుండ కడుఁ బాపంబైనఁ గాసి నినన్

గంతు. కేళికి వీరసాహసముఁ జక్కఁజూపు మీఁద తరుణ్
శాంతింబున్ వహింపఁజాల పలసత్స్వాంతంబునన్ ధాత్రిపై.

ప్రమ—ఏల యింత క్రౌర్యముం బూనితిరి. ప్రమాదవశమున జారిన మాటకు క్షమాపణము లేదా.

విక్ర—క్షమాపణ మెక్కఁడిది. క్రౌర్యము గీర్యము నాకుఁ దెలియదు; నీసాహసముఁ జూపువఱకు నిన్నుఁ బరిగ్రహించుట కల్ల.

ప్రమ—బాల్యచాపల్యమున దండ్రిల చేతనాడిన బిడ్డలపలుకులను పాటిగానెంచి దీర్ఘక్రోధము నొందుట తముబోఁటి సజ్జనులకు ధర్మముగాదు. మన్నించి యీనాదీనురాలి నేలుకొమ్ము.

సీ. భూవరా! నన్నేఁక! గావరా యిదినీకు
విలురా తాళర, విరహాభరము
మానరాపంతము బూనరాజాలి నీ
దానరా నావెతఁ గానరాదొ
పొందరానాపొందు, గందురానిన్నునే
మందురా నావిధి నిందురార,
ఏలరా! నీకాంత నేలరాకుండుటం
జాలురాయీవగ లేలరోరి,

గీ. మాకుబాలికి నన్నిట్లుజూరఁ బెట్టి
సారెసారెకు మోహాంధకారమందు,
దూరఁజేసి యపారమై మీఁరు దుఃఖ
వారిధినిఁ ద్రోయునాదగు నేరమేమి.

విక్ర—

కం. కలికిరో! మన్నింపఁగనీ
పలుకులువిని జాలనొందువాడనిమదిభూ
తలపతి నెంచకుమీఁక నీ
తలపున! సాహసముబూన దగవామగువా,

నీవు వేయుచెప్పినను నీసాహసము: జూపకుండ నిన్ను సమ్మతింపను. పురుషులదియే సాహసమా! స్త్రీలదియే సాహసమో! చూడవలయును.

ప్రమ — పురుషులకింత దీర్ఘక్రోధము, వనితలయందుఁ దగదు.

గీ. చెడుగుణంబులు కలిగిన చెవటివాప
యత్న మొనరింపఁదగు సజ్జనాళికేల
కఠినతరుజాలముల నరుకంగుఠార
ధారగాని మృదూరులతలకునేల.

పిచ్చుకపై బ్రహ్మాస్త్రము ప్రయోగించినటుల కులకాంత యొకతా మీరింత యలుకవహించుట. దయామయా! శాంతింపుము శాంతింపుము.

(అని పాదములఁ బడును.)

విక్ర —

కం. సీ! రాకు నన్ను ముట్టకు
పేరాసన్ బొందఁబోకు పృథ్వీశుఁడిఁకన్
సారంగాక్షిరో! గారా
గారంబుననిన్ను బెట్టఁగాఁదలచెననన్.

(అని త్రోసివేయుచున్నాఁడు)

ప్రమ — నీయంత కఠినహృదయుఁడీ త్రిభువనంబులయందునను లేఁడు. ఇంతగా బ్రతిమాలుచున్నను దయఁజూపకుంటివి.

విక్ర — స్త్రీసాహసంబు గనునంతవఱకు పురుషునకు దయాగుణము జనించుటెక్కడిది.

ప్రమ — సతులయెడల బతులకింత నిర్దయత వహించుట తగదు. వినుము.

గీ. గాలినొకబట్టలో మూటగట్టవచ్చు
నభమునొకకత్తిఁ జేకొని నరుకవచ్చు

రుధిరములఁ బుష్పమాలగాఁ గూర్పవచ్చు
పురుషులిల స్త్రీల సాహసమరయఁదరమె.
నాతప్పుక్షమించి నన్నేలుకొమ్ము [అని కౌఁగిలింపఁబోవును.]

విక్ర—ఛీ! దుర్మార్గురాలా! కాఱులు ప్రేలకుము. ఓఁ! ఎవఁడురా అక్కడ

సేవ—(ప్రవేశించి) దేవా! ఏమిసెలవు

విక్ర—నీవుత్వరితముగాఁ జనికారాగృహాధిపతిం బిలుచుకొనిరఁ బొమ్ము

సేవ—చిత్తము (అని నిష్క్రమించి కారాగృహాధిపతితోఁ బ్రవేశించుచున్నాఁడు)

కారా—దేవా! వీని కేమియాజ్ఞ.

విక్ర—ఓరీ! యీసాహసురాలినిఁ గొనిపోయి చెఱసాలయందుంచి పదివత్సరముల దనుక భద్రముగాఁ జూచునట్లుగా కావలివాండ్రతో చెప్పుము.

కారా—చిత్తము.

ప్రమ—గీ. గోముఖవ్యాఘ్రమట్టుల కత్సితుండ
ముగ్ధనైనట్టి నన్నిట్లు మోసపుచ్చి
పెండ్లిఁగావించుకొనినీవు పెరతలంపు
బెట్టినీబుద్ధి పెడతలఁబట్టెనొక్కొ.

చ. పతికెదురాడినట్టి సతికి పాపమటంచుఁదలంచినీదు స
మ్మతిఁగనఁగోరియిట్లు బ్రతిమాలిననక్కటికంబుబూనియుం
తుఁడవుగాక యీఁగతిగనెంతయు క్రోధముఁబూని నాపయిన్
వెతలఁగలంగఁజేసితివి ప్రేల్మిడిని న్నలయింతుఁజూడరా.

ఓరీ! మూర్ఖ గీ. నీవెదుష్టుఁడవో లేక నేనెదుష్ట
రాలనో తేటతెల్లమాగూళ! నిన్న
నాపదంబుల బడునట్లొనర్పకున్న
నాడుదాననుగాను నృపాధముండ.

విక్ర—ఛీ! దుర్మార్గురాలా! కాఱులు ప్రేలకుము, పొమ్ము. (అని అందఱు నిష్క్రమించుచున్నారు.)

శ్రీ

దక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః

స్త్రీ సాహస నాటకము

చతుర్థాంకము.

పురవీధి.

(ప్రమద పరివ్రాజిక వేషముతోఁ బ్రవేశించును.)

ప్ర — నన్ను కారాగారంబునఁ బడవైచి సాహసము జూడనెంచిన యారాజన్యుని వంచింపకుండ నిద్దురఁబోవరాదు. కావలివారలు నాకొసఁగిన యుపకారమునకుఁ బ్రత్యుపకారం బారాజును వంచించుటయె. అప్పటికిందగిన వేసములవడిపని. దైవంబుంగూడ తోడ్పడవలయును. (పరిక్రమించును)

ఉ. రాజులు దుర్మదాంధులు స్థిరంబగుబుద్ధిని నిల్పలేరు సం
పూజితురాలనై చనిన భూషణసేయుదురో! దూషణంబులే
యోజనొనర్తురో? తినుచునుండెడు ద్రవ్యములడ్గనేల? నీ
రేజహితుండు తూర్పుదెస రేకొనకుండఁ బురంబుఁ జేరెదన్.

బళీ! అవయవ చలనంబులుబట్టి శకునంబులు శుభంబులుగాఁ దోచుచున్నయవి. మనస్సునందు సంతోషము మిగిలియున్నప్పుడు మార్గాయాసంబిసుమంతయుఁ దోపదు. అంతియెగాక నడచినట్లుకూడ లేకుండ నెంతదవ్వోవచ్చితిని. గ్రామంబులోని కెవ్వఁడేని యతి వచ్చినా వానింగోతివలె నాడించుట ప్రకృతిలక్షణంబు. అందుచేఁ బరివ్రాజికనగునన్నెట్లు గాఁ దలంతురో! స్త్రీనని కొంతగౌరవము చేయవచ్చును? ఎట్లైనను, అన్యప్రసంగములను విడిచి కర్తవ్యమునకుఁ దొందరపడుటయే లెస్స. [పరిక్రమించును]

చ. ఉదయమునందు మ్రోగెడు మహోత్తమ మంగళనాదముల్గను
న్మదమునుగొల్పుచుండె జనముల్దమ కార్యములంబొనర్పుచు
న్నిదెచనుచున్నవారు రమణీయ నికేతన కేతనవ్రతు
ల్సదమలభంగి నొప్పెడు రసాపతిసౌధముఁ జేరవచ్చితిన్.

నడచినడచి రాజమందిరము సమీపించితిని సంతోషింపఁబని లేదు. రాజదర్శనముగాని నాపన్నాగముసానుకూల్యమునొందదు. రాజమందిర సింహద్వారముఁ బ్రవేశించి యచ్చటి సేవకునిఁ గని] ఓయీ! దయామయా! ఒకపరివ్రాజిక యేలినవారి సందర్శనార్థమే తెంచి దువారంబుకడ నిలిచియున్నదని మహారాజుగారితో మనవి సేయుము.

సేవకుఁడు—[పరివ్రాజికముఖముఁ బరికించి] ఈమెగౌరవనీయంబగు కుటుంబంబున జనియించినదానివలె గనపడుచున్నది. ప్రాజ్ఞురాలగు నీమెరాకను మహారాజుగారి కెఱిఁగించుట యుచితము (ప్రకాశముగా) అమ్మా! అట్లనే మనవిసేయుదును. [అనిలోనికిఁబోవును]

పరి-ఉ. ఎల్లనృపాల కోటియు నుపేంద్రుని ముంగిట వేచియుండఁగా
నల్లకుచేలు నాగమన హర్షదుఁడై పిలిపించురుక్మిణీ
వల్లభువోలె నీనృపతి వత్సలతన్ననుఁ జేరఁబిల్చునో
యొల్లకఁబొమ్ముపొమ్మనెడునో! యెటులయ్యెడునో పరాత్పరా
ద్వారపాలకుండులోనికిఁబోయి తడవ్వుమసలుటకుం గారణమె
య్యదియొ గోచరింపదు. ఔనో, కాదో, యనుటకింతటియాలస్యంబేల?

మ. నిదురంజెందుచు నున్నవాఁడో, రమణీనిర్బంధముంజెందెనో
కదనోద్యోగమునన్మెలంగెడినొ దుఃఖవ్యాప్తిమైనుండెనో
గదలన్మన్నిదపించునో ! సచివసత్కార్యంబులంజిక్కెనో
యుదనానో, సమయంబుగాదొ యతులన్వార్షింపఁడో దైవమా?

సేవ—[ప్రవేశించి] పరివ్రాజికాశిరోరత్నమా! ఇప్పుడే భూమీశుండు కొల్వుకూటంబున సింహాసనమధిష్ఠించెను. నిన్నుందెల్పినంతనే సభామందిరంబునకు రాననుజ్ఞనిడిరి. ఇదియె మార్గము. ఇద్దారిందిన్నగఁబోయినఁ బ్రభుదర్శనంబు కాఁగలదు. వేగంబెచనుము.

హరి—(సంతోషముతోఁ బరిక్రమించుచు)

మ. జననాథుండగు నా పితృదేవుఁడు, మహా[illegible]వారాని
స్వర్గంబోవుము ధైర్యమూనుము క[illegible] బాదగాఁ
జనదెప్పట్టునఁ బూర్వవర్తనముడుఁ దీయఁగాఁబోకుమా
మానసమా! జాగ్రదవస్థను [illegible] బుచేసినాఁడన్.
అల్లదే నృపాలుఁ [illegible]
[illegible] గద్దియుం గూర్చుండియుండె [illegible] నా హృదయ [illegible]
ధైర్యంబు బోధించి [illegible].

గీ. హృదయమా! [illegible]
వెదురుముఖముల నూగిన [illegible]
మోహపాశంబులివిగో బూనికముల
నీకు పట్టుము లేక [illegible].

[రాజు [illegible]]

విక్ర—(గద్దియడిగి [illegible]) [illegible]
రత్నమా! ఈపీఠము నలంకరింపుము.

హరి—(కూర్చుండును)

విక్ర—

ఉ. ఎచ్చటినుండి యెచ్చటికి నేగుచుంటివి? ప్రేమఁ జేసి నా
వచ్చుట చేత [illegible] పావనమయ్యె [illegible]
[illegible] మండలి [illegible]
నచ్చుపుఁగీర్తిఁ గాంచెను మహామహిమోజ్జ్వల [illegible].
(పాదములొత్తుచున్నాఁడు)

హరి—రాజా! సంతసించితిని, [illegible]
బులయ్యెను. చాలుఁ జాలు. పాదము [illegible] రాజు చేతులఁ

ఉ. నీపరిపాలనంబడి వినిందితవృత్తిని సాగుచున్న వి
ద్యాపరిపూర్ణులైన విబుధవ్రజము న్దయనాదరింతువే?
భూపతులెల్లఁ గప్పములు పూర్ణముగా నిడుచున్నవారె? యా
టోపని వైరిరాజుల మహోగ్రుఁడవై వరపించుచుంటివే?

విక్ర—మీదయవలన సర్వమును గుశలమార్గంబున నెరవేరుచున్నవి
మహాత్మురాలా ! నీచే నేయే పవిత్రస్థలంబులు మెట్టబడినవి.

పరి—నృపాలా !

మ. గయయుం బోయి గాశి కేగితిఁ బ్రయాగంజూచితిన్ గాళికా
లయముల్ విష్ణుశివాలయంబులును వేలంగంటి సత్యుత్తమం
బయి రాజిల్లెడు శైలరాజము లరణ్యప్రాంతముల్ మానిసం
చయముం బుణ్యసతీవనంబులను నిచ్చల్ చూచితిన్ క్రమముగన్.

విక్ర—ఆహా ! ధన్యురాలవైతివి పరివ్రాజకాశిరోరత్నమా ! అజ్ఞానన
గు నాకు జ్ఞానోపదేశ వాక్యంబులఁ గొన్నింటి ముచ్చటింప వేడు
కొనుచున్నాను.

పరి—(తనలో),

. అతనుమహోన్నదేశముల నన్నిట నెన్నికఁ గన్నచిత్తమా !
చతురతరాజచంద్రునకు జ్ఞానముబోధయొనర్చుపట్లనే
గతినుపదేశమున్ సలుపఁగాఁ దలపోయుదో ! తంద్రలేకయుం
చితసుపథప్రవర్తనముఁ జెందుమమున్ హొందుముకీర్తిభద్రముల్.

(ప్రకాశముగా) రాజా ! ఇసుకరేణువులను, మంచుబిందువులను
నక్షత్రంబులనైనను లెక్కింపవచ్చునుగాని, నాయుపదేశంబు
జ్ఞానవంతులై యంతులెక్కింపనుత్తముల లెక్కింపఁదరముగాద
కోరకుండఁగనే సజ్జనులఁ దరింపఁ జేయఁగలవని నాయందు
నింత ప్రార్థించు నీకేమి యుగ్గడింతురాను.

విక్ర—మహాప్రసాదము.

పరి—నృపాలా !

చ. పరసతులెల్లఁ దల్లులుగ భావమునం దలపోయుచుంట స
త్పురుషులఁ జేరి దైవమను బుద్ధిఁ దలంచుట భక్తిమార్గ త
త్పరతఁ జరించుచుంట మమతల్ విడనాడుట, జీవహింసదు
ర్భరముగ నెంచుచుంట, బుధరంజన సేయుట జ్ఞానమార్గముల్.

మఱియు,

చ. కలిమిని లేమినొక్కగతిఁ గాలముఁ బుచ్చుట కష్టసౌఖ్యముల్
గలిగినఁ జింతసంతసముఁ గాంచకయుండుట చాపల్యము [illegible]
దలఁపక మన్నిగ్రహముఁ [illegible] దాల్చుట లోభ [illegible] రా
సులనొకపోల్కఁ గాంచుట [illegible] వల్.

విక్రి—ఓహో ! మహానుభావురాలా ! నీయుపదేశము నాకు స్వర్గ
ప్రాప్తిగా [illegible] విమము [illegible] నీ [illegible] స్త్రీలపై
నది. నీవు సాక్షాద్దేవతవుగాని స్త్రీమాత్రురాలవు కావు.

సేవ—(ప్రవేశించి) దేవా ! ద్వారమునందొక దేవమాతవచ్చి దేవర
వారిదర్శనార్థము కాచియున్నాఁడు.

విక్రి—త్వరగాఁ బ్రవేశపెట్టుము.

దేవ—(ప్రవేశించి) రాజేంద్రా ! నమస్కరించెదను.

విక్రి—మహేంద్రదూతకు స్వాగతము. నిర్జరకోటికి భద్రమా ?

దేవ—ఎల్లరు సేమముగనున్నారు.

విక్ర—అయ్యో ! ఇప్పుడు నాచెంతకు రాకారణమేమి ?

దేవ—సార్వభౌమా ! [illegible] ద [illegible] గొనితే
స్వర్గస్థులయాజ్ఞచే వచ్చితిని.

విక్రి—[ఆలోచనములో] అయ్యో ! [illegible].

[illegible]—రాజా ! [illegible] యక్తై యా
[illegible].

విక్రి—[illegible] ముగ
మీ [illegible] న [illegible]
మీరు లేకుండ [illegible] !

పరి—నేనును రావలసినదియేనా !

విక్రి—ముఖ్యముగా.

పరి—(తనలో) ఈరాజచూడామణిని [illegible] మంచినమ

యము దొరకినది. దానికిందగిన సన్నాహముతోనే యీవేషము ధరించితినిగదా! (ప్రకాశముగా) కువలయాధిపా! దేవరవారు మరల నమరపురినుండి శీఘ్రకాలములో వచ్చెదరో లేక తడవు మసలెదరో!

విక్రి—ఆలస్య మేమియును లేదు. అచ్చటి వినోదంబు లొకసారి కనులపండువుగాఁ దిలకించి యేతెంచుటయే.

పరి—మంచిది [స్వగతము] నాకీప్రయాణము, తీర్థమును స్వార్థమును గలుగఁజేయుచున్నది. నందనవనంబున నేను నిలిచి రాజును సురపురిచిత్రంబులం జూచి రమ్మనియు నాకొక దివ్యౌషధములోనికి మూలిక కావలసియున్నదనియు నిందుండను గావున నెమకుచుండెదననియుం జెప్పి నా పన్నాగము నేను పన్నుకొందును.

[నిష్క్రమించుచున్నారు.]



2. వ రంగము. నందనోద్యానవనము.

[పరివ్రాజిక, రాజు, దేవమాత, ప్రవేశింతురు.]

విక్రి—పరివ్రాజికామణీ! ఈయుద్యానవనమే యింతరమణీయముగా నుండ నింక సురపురంబెంత కన్నులపండువుగా నుండునోగదా!

సీ. వివిధవాసనలచే విలసిల్లు నమ్లాన
కుసుమవర్షంబులు, గురియుచుండ
నతిమధురంబులై, యానందవృక్ష ని
ర్గతఫలంబులు కరకంబులనఁగ
వసుధాపతితఫలవర్ణవిశీర్ణద్ర
సంబులుదగు ప్రవాహంబులనఁగ
పుష్పవల్లీజాకీర్ణ, భూమహోన్నతదేశ
ఖండముల్ సైకతాక్రాంతమనఁగ

గీ. వెలయగోరిన యెల్లకోర్కులనొసంగు
కల్పలతికమహాతరు కాండములివె

సంతతానందములయి జానుమీఱు
నందనోద్యానవనము ఘనమ్ముమీఱు.

పరి—రాజా! ఈవిశ్వస్థలంబున భగవంతుని చింత... గాల్చంబు గడుపుచుండెదను. మీరు పురవైభవముంగని సంతసి...

విక్రి—మీరు నా వెనువెంటరాకున్నఁ గంచుకంబులేక శిరోవేష్టము ధరియించినపోల్కి విరసంబుగానుండును. కావున మీరును నా వెనువెంటరావలయు.

పరి—మహీవరా! నేనొక సిద్ధౌషధమును తయారుసేయుచుంటిని. అందొక జ్యోతిష్మతియను మూలిక పడవలసియున్నది. అయ్యది యీనందనోద్యానవనంబునఁ గలదని వినియుంటిని దానిని వెదకుచుండెదను. మీరేగుఁడు.

విక్రి—ఆదివ్యౌషధమువలన లాభమేమి?

పరి—

చ. కనులనుబూసినంతఁ ద్రిజగంబులుగన్పడు, పాదలేపనం
బునజగమెల్లఁ గుమ్మరెడి భూరిజనంబుజవింపు శోత్రమం
దునవిడినన్ బరాత్మభవమానవచస్సులనాలకించెడిన్
దినినమర్త్యభావమునఁ దేజరిలున్ రుజలెల్లమానుచున్.

విక్రి—[స్వగతము] ఇమ్మహానుభావురాలిచ్చచొప్పున నిచ్చట విడుచుటయేమంచిది. ఈదివ్యౌషధము సంగ్రహించుటకు నేనును ప్రయత్నింపవలెను. (ప్రకాశము) అట్లే కానిమ్ము. (అనిపరిక్రమించుచు దేవదూతనుద్దేశించి) మహానుభావా! ఇంద్రభవనంబునకుం దారిదీయుము.

దేవ—(పరిక్రమించుచు) రాజా! ఇటుఇటు.

విక్రి—(పరిక్రమించుచు) ఆహా! ఈదివ్యభవనములు! కల్పితంబులో? స్వయంప్రకాశములో?

ఉ. రా తిరియుంబన తెలియగా నివిధంబుననుండె రత్నసం
జాత సుధాతెక భూషణల, శర్వదనార్జ్యవిలోకనప్రభా
[illegible] భూషల, గనసీయ చెలద్ధ [illegible] జ్వల
[illegible] టికి కీలితరాజ [illegible] కిచే.

దేవ— [illegible] యిచ్చటి విశేషము, కటుచూ [illegible].

మ. గ [illegible] పార్శ్వములందు చామరములం [illegible] గెబూని [illegible] వసా
గరసన్ని [illegible] గ [illegible] కిరణోద్భాతా [illegible] బుగాc
గరమన్ [illegible] మగా [illegible] బంగారింపు మంచ [illegible] బునన్
ద్విర మొప్ప [illegible] యుంచియున్న నరుc [illegible] లే ! రాజచూడామ [illegible] !

వి[illegible]— ([illegible] చుచు) మేల్మేలు. ఆతండెవcడు.

దేవ—రాజా !

క. కలుషమున కూటికి గుడ్డకుc
గలుగ [illegible] కలపించు మ [illegible] గణములందనకుం
గా [illegible] సద్వ్యమును ని
త్యైశ్వర్యయుక్తుc [illegible] యించినట్టి ధన్యుండితcడే.

[illegible]— ఆహా ! [illegible] నైతిని. సురపురదర్శనంబొకవె [illegible], మహా
నీయులదర్శ [illegible] బొక [illegible] యున్నది.

దేవ— [illegible].

ఉ. అల్లరె [illegible] కిల నాభరణమ్ములcదాల్చి [illegible] గసం
[illegible] భ్ర [illegible] కనుపించు [illegible] భూ
[illegible] నజవర్గము సంతసమందc [illegible]
[illegible] క్రమించి చరించిన యోగ్యుడీతcడే.

[illegible]— మహానుభావా ! ఎన్నcడు నాకు లభ్యములుగాని విషయం
బులు [illegible] కనులపండువుగా సంప్రాప్తములైనవి.

దేవ— ఈవంకc గనుంగొనుcడు.

క. ఘనసారమిళితచందన
మున మేనలంది యమృతముద్దినుచువిలా

సినులుబడంబుల నార్త్యగ
మనమలరం గూరుచున్న మనుజానీకంబు

విక్ర—జ్ఞానహీనుండనగునాకు నిదియును నీముఖంబున వేవినవలయు.

దేవ—నృపాలా !

గీ. దేవులకు దేవులై కడు తేజరిల్లు
భూమిదేవులకుఁ సస్యభూరిగర్భ
భూములనొసంగి ధాత్రిపై భూరికీర్తి
చంద్రికలఁ బర్వఁజేసిన జనుఁడితండు.

విక్ర—అయ్యా ! కోటిసూర్యప్రభాభాసురంబగు నవరత్నస్థాపిత హేమసింహాసనంబునం గూర్చుండిన తేజోవంతుఁడగు నమ్మహాశయుండెవ్వండు ? అయ్యిరుగెలంకుల నుచితాసనంబుల నుపవిష్టులైన ఘనులెవ్వరు ?

దేవ—రాజచంద్రమా !

మ. అతఁడే నూరుమఖప్రకాండముల నొయ్యంజేసి దేవేంద్రుఁడై
నుతులం బొందినవాఁ డితండె సురమాన్యుండైన లోకేశ్వరుం
డతఁడే విష్ణు వతండె భూపతి యుమా[illegible]
డితఁడే నారదుఁ డాతఁడే వసిష్ఠుఁ డీయాతండె యక్షేశ్వరుం
డతఁడే దండధరుం డితండె గురుఁ డాహా చూడుమీ [illegible]ల్.

ఇదే మహేంద్రుని సమక్షమునకు వచ్చితిమి ! త్రైలోక్యనాథా ! నమస్కరించెదను.

ఇంద్రుడు—ఓయీ ! భూమాత్రమునందు ప్రఖ్యాతుఁడగు రాజన్యుఁడితఁడేనా ! మంచిది నీవు పొమ్ము.

దేవ—చిత్తము. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

విక్ర—దేవా ! విక్రమార్కుఁడు నమస్కరించుచున్నాఁడు. (నమస్కరించును.)

ఇంద్రుడు—మనోరథసిద్ధిరస్తు. రాజా ! అటుకూర్చుండుము.

విక్ర—(కూర్చుండును)

విక్ర—[చెవియొగ్గివిని] ఆహా !

సీ. అస్పష్టదిగ్భ్రమ నందించినదియిట్టి
విస్పష్టముగదికి విశదమయ్యె
నవిదితార్థంబయి యలరుకఁఠధ్వని
విదితమైయిప్పుడు విశదమయ్యె
నశ్రుతవల్లకీనశ్రుతియిప్పుడు
వీశ్రుతినినదమై విశదమయ్యె
నగ్రాహ్యశబ్దవి న్యాసారవంబిట్టి
విగ్రాహ్యపదమయి విశదమయ్యె

[స్త్రీని సమీపించి]

గీ. బాపురె యగోచరంబగు పడతిమేని
కాంతులెంతయు దిక్కులఁగలయ వెలయ
తరువరంబులు చిత్రపత్రములవిమల
వర్ణమున తూర్ణమునమారివరుసమెరసె.

వసంతుండు మనోహారంబగు నీమొగానఁబునకు మెచ్చినవా
లె లతాదికంబులమూలంబున పూలవానం గురియించుచుండె
మన్మథుండీసుందరీమణియందఁబున కోటువడి వానివలెఁదనచెఱ
కువింటం బూన్చిన తేటిగోనంబు దెంచి తరిగుల్మంబులఁ జిమ్మ
నోయన తుమ్మెదలుఝమ్మనిరేగిరొమ్మఁ ఖ్రాంపమ్ములఁదిమ్మరుచుండె

మ. బళిరా ! యీమెవిలాసవైఖరులు చెప్పంజాల సూర్యప్రభ
లలయీచేడియ నాదుకన్నుకవకుం గల్పించు నంధత్వమున్
దరమే యీచెలి కంఠమాధురిమకుం దార్కాణఁగావింపనే
వలసంగిస్వరకాంతకైన మఱియు వ్వాణీమహాదేవికిఁ.

ఆహా ! వర్ణనాతీతురాలగు నువిదను వర్ణించుటకుఁ బ్రయత్నించుట
వెఱ్రికదా !

శా. శ్రీకంజాకృతులైకదుం దళుకులై చిత్తోద్భవాస్త్రంబులై
లోకానందకరంబులై విడుదలై లోలస్వభావంబులై

వ్యాకారంబులనె చలత్కుపములై యూర్కన్ దేశంబులై
యీకాంతామణి సౌమ్యనేత్రములు నాహ్లాదోత్సవా [illegible] యుంచెహా

శా. ఆరేఖాయుతభాగమైన మొగము న్వ్యాకోచ శరత్కాల రా
కారాజుం గని [illegible] గన్పించు లసంగ [illegible] బులై
మీనున్వ్రాసలి తేల్ల గేటుమరి యూ [illegible] నైన యు
య్యాలింపన్గలండె యాభుజగలోకాధీశుడైనం దగన్.

ఉ. ఆసాబగావిలాసములు నాయొకలందము నాయు [illegible]
వేసమునూడ జూడ సకవిల్తునకు [illegible]
గాసిలజేయుచుండె [illegible]
వాసియు నన్నియు న్గలదె వైభవముట్లు జన్మ [illegible]

అద్దిరా! యీమె [illegible]
విను [illegible] తంత్రీనినాదము [illegible]
గాన [illegible] ఛిద్రములు [illegible] ఈమె [illegible]
మరు [illegible] కుసుమశరంబుల [illegible]
లోకమం [illegible] బ్బినవో [illegible]

ఉ. దీని మొగంబుతీరు మఱిదీని [illegible] గన్నులు [illegible]
చేసియులోల్కు [illegible] విజిగి తేటము గాటపు [illegible]
గాను [illegible] గన్నులు, [illegible]
[illegible] యుబ్బు [illegible]
నేసిన [illegible] పరిశపంచిన [illegible]
[illegible] పలుకరించి చూచెదగాక [illegible]

స్త్రీ—(రాజుం గని దూరముననిలుచున్నది)

విక్ర—ఓమనోహరాంగీ!

క. [illegible] రంగ కిన్నర
సరసిజలోచనులలోన జన్మించంగా
దగునె! [illegible] నా
కెఱిగింపుము సందియంబు నెడబాయుడగన్

స్త్రీ—(మిన్నకుండును)
విక్ర—మానినీమణీ! పలుకకుంటివి (దగ్గరకుఁ జనును)
స్త్రీ—(తనలో) నేను పన్నిన పన్నాగంబు కన్నులపండువుగా నిన్నిదినంబులకుఁ గన్నులార గాంచగల్గితిని. ఇకముందు జరుగవలసిన దానికై ప్రయత్నింపవలయును (ప్రకాశ)

ఉ. ఎందులకాడవివ్వ మదియించుక యేనియు భీతిలేక యీ
నందనభూమిఁ జొచ్చితివి నాతిని యొంటరిపాటు చూచియున్
బొందుగఁ బల్కరించెదవు మూఢుఁడ, యీ వ్యాళికేగుమా వెసన్
మందమతిం బరించిన బ్రమాదమునొంది విషాదమొందెనో.

ఇట్టి తిరస్కారపల్కుల వచ్చిన క్రోధంబట్టియుండును.

విక్ర—ఓ సుందరీ! కోపింపకుము భూలోకమునుండి యింద్రుని రాజధానికి రవన్ బుద్ధిబలమున నేతెంచిన విక్రమార్కుఁడ. నందనవనముఁ జూచుటకై కుతూహలుఁడనై చనుదెంచినంత నీమధురగానము నాకర్ణరంధ్రముల మార్గి మనంబు కలఁతపడఁ జేయుఁదొడఁగెను. కావున,

ఉ. చొక్కితి నీదు గానమున సుందరి! నాదు మనంబునందున
జిక్కితివే, యొక్కమొగిఁ గేడియరో, కనుమింక నాపయిన్
మక్కువఁ జూపి, దాసునిఁగ! మానిని యేలుము నీక నింక నే
దక్కితి నాదు కోరికను దబ్బి! గరుణ వెసదీర్పు మొప్పుగన్.

స్త్రీ—ను. నరమాత్రుండవు రాజమాత్రుఁడవు నన్ను నీవు నే దేవతాంగనను గూడ నాస్తిమహాకాంక్ష జేరుమన్నీవు నీ సులోకంబెట నక్క యెక్కడ మహాశుద్ధాంతకాంతామణిం గరముం బట్టఁ దలంచు నీదుగతి దుఃఖప్రాప్తిసిక యొద్దుర్.

విక్ర—రమణీమణి! నన్ను సర్వజనసామాన్యునిగాఁ దలంపకుము సురలోకంబునకే తెంచుటకై నాకుఁ గలగౌరవము నీకు విశదము కాకపోదు. నాయందు దయయుంచి నీపేరు గానోదిన పుణ్యాత్మురము నా చేఁ జిబడవైచి సన్మానదరింపుము.

చ. నినుఁగవఁగూడి సౌఖ్యములు నెమ్మిగ రంగుటయొండెలోకపా

లనమును మానినీలలిత పాలనఁ బొందుటొండెగ
ల్గినజని సార్థకంబగును లేని యెడస్మరమాత్రుఁడగుచుసీ
వసిఁ ని సార్థకంబు తనువైనదొరంగెన దక్షిణాయూరతిన్.

ఇందు నీకేది యెట్లు సహజమో యట్లె యొనర్పుటకు సంసిద్ధుడనై యున్నాడను.

స్త్రీ—ఓయీ! వెఱ్ఱిరాజా!

గీ. పరసతులఁ గాంచి యీరీతి భ్రాంతిఁ జెంది
వలపు రెట్టింపఁ బైఁబడ వచ్చుటరయ
ధర్మముగనీకుఁదోఁచెనా ధరణిపాల
మారువల్కకఁ జను తొల్లి మార్గమరసి.

(అని తొలఁగి చనఁబోవును)

విక్ర—(అడ్డముగా నిలచి) మనోహరాంగి! ఈ నీనుని యేమిగాఁ జేయదలచి యరుగనెంచితివి.

ఉ. మారుఁడు [illegible] పరిసనుండలసాయు సన్నిపాతమిం
పారగ [illegible] తరము పరి[illegible] వచ్చు [illegible]గ మోహముచేఁ
శూరతని చె[illegible] చూడుముదె సు[illegible]! నన్ను [illegible] జెల్లునే
గారవ మొప్ప నీదయను గావవె [illegible] పనే.

స్త్రీ—(తనలో) ఇం[illegible] సీతని న[illegible] పదఁగను. (ప్రకా) రాజా! రాజులు [illegible] నీవు[illegible]కే యెల [illegible]శించెదవు. నాకు నీ యందు [illegible] తేశ [illegible] లేదు తొలఁగిపొమ్ము.

విక్ర—(స్వగతము) ఈ [illegible] పెట్టి మాచెదముగాక. అయ్యది నా కెట్లు లభ్య [illegible].

గీ. వేరులోకంబు జన్మము ల్వేరుబళిర!
కోరికలుదీరుటెట్లు? లీకొమ్మ నెమ్మ
నమ్మునకు నాపయిన్గూర్మి నెమ్మిఁగూర్పు
టెట్లు? విధియేమి సేయంగ నెంచినాఁడొ.

(ప్రకా) ఇందుముఖి! నాయందు నీ[illegible] [illegible]జముగాఁ బ్రేమ లేకున

నే నీచంద్రహాసంబునఁ బ్రాణము లర్పించుచుంటిని. ఇదే యిమ్మణి ముద్రికఁ బరగఁదీసి పెట్టెదను. (అని కత్తిచేఁబూని అంగుళీయకము తాటికై నరుగఁదీయఁబోవును)

స్త్రీ—(చెయిపట్టుకొని) రాజా! తొందరపడకుము (నవ్వుచు) నాచే బలవంతముగాఁ బాణిగ్రహణ మొనరింపఁ జేసితిరి. నావివాహమ్మునకు సాక్షిభూతంబులయిన యీ చంద్రహాసమును మణ్యంగుళీయకమును నాకొసంగి నీయిష్టంబు నెరవేర్చుకొనుము.

విక్రమ—[సంతోషముతో] అట్లేచేయుదును [చంద్రహాసమును అంగుళీయకము నిచ్చుచున్నాఁడు]

స్త్రీ—[పుచ్చుకొని] నాథా!

చ. వకుళమహీరుహంబు సుమవర్షపరంపర నీనుచుండె నా
నాయకులును నాయికల్గలియునవ్వారు గన్గొనిమాలతీలతా
నికరము సేదఁదీర్చు తరుపీడము లీయవి వేడుకతొయ్యడం
బ్రకటముగాఁ జరింత మిట భావుకముల్సమకూడు నెయ్యడన్.

విక్ర—సుందరీ! ఈలతామందిరంబు నాకుముదంబు సంఘటించుచున్నది. ఇయ్యెడ నాకింద్రవైభవంబు సమకూడిన యంతసంతసము గలుగుచున్నది. నీరాగసుధారసంబు లింగిల్లవించిన లతలు నీయనురాగశీతలంబున లతాంతంబులై సౌరభించుచున్నయవి.

ఉ. ఈపలుమల్లెమొగ్గలు నహీనపువేణియు, మోవిరత్నముం
దీపిర మచ్చసైకతపుఁ దిన్నెలు బల్పిఱుందుల్ నవీన రం
భోపములైన యూరవులు, నుజ్వలకాహళ సామ్యజంఘము
ల్గూపమువోలునాభి మదిఁగూర్చె ముదంబు సుధాకరాననా!

స్త్రీ—(శిరమువంచి లజ్జనభినయించుచు) నీచతురత నంతయు నబల నగు నాయందు వినియోగించి నాశైర్యంబంతయుఁ జూరఁగొంటివి నన్నీ లోకంబున నలువురితోఁ దలయెత్తికొనకుండఁ జేయుటయే గాక నిన్నుంగూడఁ దలయెత్తి కన్నులారం గాంచనీయకుండ స్త్రీత్వాభరంబు నాపై మోపితివి.

విక్ర—ఇందుముఖీ ! ఇయ్యది నా నేరంబు కాదు ఇది యంతయు కుసుమ శరుండగు నరునిపై నారోపింపుము నేమన నీవు నింద నిమిత్తమాత్రులము

చ. చెలిపనుగాఁగలించుకొను చేతులు చేతులు, నిన్ను బ్రేమతో
సొలయుగఁ జూచు చూపులవి చూపులు, నీమధురాధరంబు హో
యులఁ జవిఁజూచు యోష్ఠమది యోష్ఠము, నీకరభోరు మేళనం
బులఁదగు నూరులూరులు, ప్రఫుల్లసరోరుహ లోచనామణీ.

స్త్రీ—నాథా ! ఇంతవఱకును లజ్జయనునది యెట్లుండునో యనుకొను చుండువాననుఁ ఇప్పుడయ్యది మిగుల బరువయ్యెను.

విక్ర—స్త్రీలకు స్వభావముననే లజ్జాశీలలు, కాదుఁ గ్రొత్త యేమి !

చ. ఉవిదలకెంచ లజ్జయె మహోజ్జ్వలమైన విభూషణంబు బం
ధువు జగదేకమానధన మూనిన లక్ష్మి సతీత్వభవ్యమై
భవగుణ మానసీయపద బంధుర మృగవిలాసభాసుర
ప్రవిమల సారవంతము నిరంతర శాంతము సర్వశాంతమున్.

స్త్రీ—ప్రాణేశ్వరా ! నీ మధురవాక్యపరంపరలు నన్ను దురంత త్రపాసాగరంబున ముంచివైచుచున్నవి.

ఉ. చూపినవిందుఁ గ్రీష్ణనికి చూపవలెన్, నినుఁగౌఁగలించఁగన్
జాచిన గ్రుడ్డివానివలె జాచవలెన్ గమనీయ హస్తముల్
దాచిన బ్రేమయర్థ ధనము దాచవలెన్ గడుబ్బునట్లనే
నోచిన నోము దేమొ తరుణున్ నిన్ను గాంచియు వెన్నదీయుదున్.

రాజు—తరుణీమణీ! నా యెడ లజ్జింపం బనిలేదు. నిరన్యప్రదేశము నీవో నిర్జర కాంతవు.

సీ. యతివర్యులకును లభ్యముగాని యుత్తమ
స్థలముల మెట్టంగఁ జాలినాఁడ,
హరిహర బ్రహ్మలకైనఁ జూడఁగరాని
యింద్రసౌధంబున కేగినాఁడ
సనకాదులకు నైన శక్యంబుగాని పు
రందరు మన్ననల్ పొందినాఁడ

తుంబురునారదాదులు నైనవినఁబట్టి
మించుగానము నాలకించినాఁడ

గీ. పరుల కెవ్వరికేని నెన్నఁగరాని
నీదుసత్సంగతినిఁజెంది నెగడినాఁడ
పూర్వజన్మకృతంబైన పుణ్యమేమొ
యతులసౌభాగ్య గరిమంబులందినాఁడ.

స్త్రీ—(తనలో) నేనువూనిన ప్రతిన నేటికి నెఱవేరినది. ఇఁక నాలస్యమున్ జేయక నేనీతనిమరుఁగు పడి తొంటిపరివ్రాజకారూపమును ధరింప వలయును. ఆహా! అదియెట్లుసాగునోగదా! ఇప్పుడు దీర్ఘముగ నీచంద్రహారమును దాచుటకష్టమనియే తోఁచుచున్నది. (ఆలోచించి) కానిమ్ము ఇట్లుచేసెదను నాకుఱుసంబులో కంఠహారమునదీసి పిడిందగిలించితినా యభేద్యముగానుండును. (ప్రకాశముగా) నాథా

మ. సురులన్నఁగడుకోపవంతులు, ననుంజాల్కఁగనుంగొన్న నె
క్కరణిన్ శాపములిచ్చువారో యిచటగాలంబు మీఱెన్ నవి
స్తరముగ్ లోఁదలపోసి రేని యిటకుందర్పంబునన్ వచ్చి నీ
పురుషత్వంబును భంగపుచ్చెదరునా భూనాథ ముమ్మాటికిన్.

కావుననిఁక నెవరిమార్గమున వారము పోవలయును.

రాజు—ఇంతీ! యెంతకినముగాఁ బల్కుచుంటివి, నిన్నువిడిచి యొకక్షణమైనను నిలువనోపుదునా?

శా. శాపంబిచ్చిననీయమిమ్ము మఱియున్ జంపంగనుంకించినన్
నీపైఁ బ్రేమువిడివిడి యొగఁదరుణీ! నీవేగఁ గావా స్త్రీదు
స్తాపాగ్నింబడిమ్రందువాఁడ, నెటులన్ స్వర్గసలింజెందుటే
నాపుణ్యంబునకుంఫలంబు వినుమా! నారీశిరోరత్నమా!

స్త్రీ—ప్రియుఁడా! దేశకాలపాత్రముల ననుసరించి మోహపారవశ్యంబునకున్ మేరయుండవలెను. నాయకాలస్యమునకు నా నెచ్చెలులు నెమకుచువచ్చిరేని భంగమువాటిల్లును. కావున

చ. తలఁచినయంతలోపలనె తప్పక వ్రాలెదనీదుసన్నిధిన్

వలచినయంతలోన చెలువంబుగనిన్ బిగికౌఁగిటన్ సదా
కలుపుదు, మోదవార్ధిని నిర్మలచిత్తముతోడ నీవ గా
సలపుదు, నాలసించుట విషంబగుగాన ననుజ్ఞనీయవే. (చనును)

రాజు—[చేయిపట్టుకొని] వలదు. వలదు. నామనోరథంబును విఫలం బొనరించి యేగుట పాడిగాదు. నిర్నిమేషణకాలమైనను బాసియుండఁగలుగుదునని యూహించితివి? నామాట వినుము. నన్ను మోహదూరునిఁ గావింపకుము. (కౌఁగిలించుకొనును.)

స్త్రీ—[తనలో] ఈతనిం దప్పించుకొను నుపాయము కాన్పించదు. మోటతనంబున వదల్చుకొని పాఱిపోయినయెడల నిజముగా మోహపారవశ్యమున మునింగిన యీతఁడు మరణించును. కావున నిట్లు చెప్పఁజూచెదను. [ప్రకాశముగా) నాథా!

చ. ఘనమగుమాలికల్ దొరికెఁ గానన నీమన్నృపాలచంద్రుఁడే
చనుకొనుచున్న వాఁడొ! తడయంబనిగాదిక పోదునంచు నే
మనుజుఁడో వచ్చుచున్నటుల మామక హృద్గతమయ్యె నాధ్వనిన్
వినఁ దొకకొంతసేపునను వీడుము చాటున డాఁగియుండెదన్.

రాజు—(తొట్రుపాటుతో నిలిచి వినుట నభినయించును.)

(స్త్రీ)(నిష్క్రమించును)

రాజు—ఏమి! ఎచ్చటను నెట్టిధ్వనియు వినుపించుటలేదు, ప్రియగుటచేసిట్లు బ్రమసియుందును. కాఁబట్టి యెవ్వరును లేని ధైర్యము వహించి నాయింతినిఁ బిలిచెదను (పరిక్రమించును.)

చ, కటువలి ప్రమాన్పదున్ జగతిగంధులు తుమ్మెదముఁ జెందుపోమ భా
న్కరంబులు ప్రభంజరింపగ, కృశానుఁడు వేడిమిఁజూపనోడఁడిఁ
గిరులు చలింపు, తారలవనింబడు గాశ్యపి కంపమొందెఁ షుఁ
సుకనవనిలోన్ భయంపడినచోఁ బరులెవ్వరు లేరు కామినీ!

ఎచ్చటను గాన్పించదు. దవ్వోగి యేపొదరింటం దాఁగియుండెనో చూచెదనుగాక. (పరిక్రమించుచు) ఈపాదంబుఁ జాడలబట్టి చూడ నిసైకత మార్గంబునఁ బోయినట్లే కాన్పించుచున్నది మరలఁ బిలిచి చూచెదను.

ఉ. ఎక్కడికేఁగితీవు చెలి యేటికి భయంబిక విక్రమార్కుఁడీ
చక్కని సిల్వకోరకు సాహసవృత్తిఁ జరించె [illegible]
విక్రమరేఖ [illegible] నేమని వాఁడనందు [illegible]
దిక్కుఁగ నాకెవారగుదు రింక నేమనువాఁడ నో చెలీ! (తెరలో)
ఉ. భీతిని [illegible] వృథ [illegible] నిచె నమ్ము [illegible], నీ
చేతము [illegible] చింతలు [illegible] మహా
ప్రీతిని నేను [illegible] దలపించుచు [illegible] వి
ఖ్యాత [illegible] వెల్గుట [illegible] మహా.
రాజు—అన్నన్నా! [illegible] ఎంతకేవు [illegible]
[illegible] చే [illegible] విపోయెను [illegible]
భావించితి [illegible]. నాయందలి [illegible]
చలించుచున్నది. [illegible] తుల [illegible]
[illegible]!
[illegible]—([illegible])
ఉ. భీతిని [illegible] వృథ [illegible] నేనిచె నమ్ము [illegible], నీ
చేతము [illegible] చి [illegible] మహా
ప్రీతిని నేను [illegible] దలపించుచు [illegible] వి
ఖ్యాత [illegible] వెల్గుట [illegible] మహా.
[illegible]! ఎందుంటివి?
రాజు—(చూచి తనలో) ఆహా! [illegible]! [illegible]
నేనుబలికిన [illegible] మనంబున [illegible] భావించెనో కదా?
[illegible]—(సమీపించి) [illegible] స్వామీ! ఎక్కడను [illegible]
[illegible] వలయుట్లు పిలపించుచుంటివి!
రాజు—(తనలో) ఆహా! [illegible]. [illegible] తప్పించుకొనుట
యుక్తమనుచు [illegible] చున్నది. [ప్రకాశముగా]
చ. ఇదిసురలోక రాజ్యము, వహిం [illegible] జాలిని [illegible] మాట ని
న్నదఁదలపోయుచుంటి మది నెంతయు భీతిలి నీవు చెంత లే

నిదినము పోయనంబయె. గణింపఁగరాని విచారమబ్బెనో
సదమలభోగినీ విరతసాధువ స్వసనీయు గూర్చితే !

పరి—(తనలో) పురుషుండు బొంకిన దడికట్టినట్లును, స్త్రీ బొంకినచో డల గోడ వెట్టినట్లు నుండు ననుట యబద్ధము కాదు. నాసాహస మంతయును జూపించితిని. [ప్రకాశముగా] రాజా !

మ. సురలోకంబున కేగుదెంచితివి సమ్మోదాంతరంగుడవై
పురుహూతుం గనుగొంటివి వానిచే నిన్నంబూజంపహర్షించి నీ
సురలోకంబును జేరనాజ్ఞఁగొని విన్నాణంబుగా నన్నుఁగూ
డి రహిన్ ముచ్చటలాడుచుంటివి బళీ ! డెందంబు రంజిల్లఁగన్.

రాజు—(తనలో) ఆహా ! ఈమె మహానుభావురాలు. నేనిం స్వర్గమునకు కేగుటయు, వాసవుండు నన్నుఁబూజించుటయు, పురందరునాజ్ఞఁగొని వచ్చుటయు, మొదలగు సంగతులన్నియు, ప్రత్యక్షముగఁ జూచినట్లు చెప్పుచున్నది. ఈమె కెట్లు తెలిసెనోకదా ! జ్ఞానులకు గోచరింపని విషయముండునా [ప్రకాశము] సర్వజ్ఞశిరోరత్నమా !

శా. నాకోర్కెల్ ఫలియించె, నావ్రతము మాన్యంబయ్యె, నావంశము
న్లోకప్రాభవమునఁగనెన్, మఱియు నాలోకైకరాజ్యంబు సం
శ్లోకంబయ్యె, భవద్ధితంబుగను సుశ్లోకతలంజెల్ల నా
లోకారాధ్యుని సత్ప్రసాదమునఁ మింకఁగాల్చ నామానసీ !

పరి—మనమీ సురలోకంబున కేతెంచి చాలకాలమైనది. రాజ్యంబు నవిడిచి నృపాలుఁ కుమార దేశంబులనుండిన రాష్ట్రంబునకు ముప్పు కలుగునని నీతిమంతులు వక్కాణించుచుండిరి. కావున మనము ఇప్పుడు మనలక భూలోకంబునకేగుటయే యుక్తమని తోఁచుచున్నది.

క. చాలఁగ ధన్యతఁగంటిని! మూలికలం గొంటి. సంకటము గంటి,
దయాశీలుఁడవగు నినుఁగూడుట! కాలము మిక్కిలి రెండు
గానగుమునకుణ.

రాజు—అవశ్యము పోవలయును. పోదము రమ్ము [నిష్క్రమించుచున్నారు]

చతుర్థాంకము.

శ్రీ

దక్షిణామూర్తి పరబ్రహ్మణేనమః.

శ్రీ సాహస నాటకము



పంచమాంకము.

విక్రమార్కుని కొలువుకూటము.

[ప్రవేశము, రాజు, మంత్రి తగుపరివారము.]

మంత్రి — రాజేంద్రా ! నరలోకవాసులకు లభ్యముగాని మహత్తరమైన సురలోకవాసముం జేసి దయచేసితిరి. అచ్చటివినోదంబు విన మిక్కిలి యుత్సాహముగ నున్నది.

రాజు — సచివశేఖరా ! ఏమని తెల్పుదును. అచ్చటివిశేషంబుల ముచ్చటించుటకు శేషునికైనను దరంబుగాదు.

మ. సురలోకంబు నుతింతునా, మఱియుం దద్భద్రాంతకాంతాసము
త్కరముం స్తోత్రమొనర్తునా, యనటిసత్కాంతారసౌందర్యముం
బొరివర్ణించెదనా, పురందరునికొల్వు వేడ్కం గొండాడనా
తరమా యచ్చటిముచ్చటల్ సహస మేధాశాలినై యుండినన్.

మం— దేవరవారు దేవలోకంబును మెట్టివచ్చిన కతంబున నిదియు నింద్రలోకవైభవంబుల విరాజిల్లుచున్నయది.

రా— అమాత్యవర్యా ! రాజ్యంబున నేను లేనిలోపంబు లేకుండ ప్రకృతిజనంబు సంతోషంబున నుండిరికదా !

మం— రాజోత్తమా ! తమదర్శనాభావ విచారంబుదక్క ప్రజలకన్యవిచారంబేల కల్గును.

రాజు— మేలు. మేలు పరమసంతోషము.

మం— తామురాష్ట్రంబున నున్నదినంబులకన్న లేని యప్పుడే ప్రజలు కప్పంబులు సౌకర్యముగఁ జెల్లించియున్నవారు.

రా— [కోపముతో] ఏమి నేనున్నయెడలప్రజలుకప్పంబులనేలచెల్లింపరు

మం—(తనలో) ఓహో! నేనొకవిషయమునఁ జెప్పఁగాఁ దానొకవిషయంబును దలంచి క్రోధపడుచున్నవాఁడు. శాంతింపఁజేయుటకిట్లు మాటాడవలసియున్నది. (ప్రకాశముగా) రాజేంద్రా!

మ. కరుణాసాంద్రుఁడవౌట నీప్రజలు నిర్బాధంగ నోరంగ నీ
వరులం జేకొనుపల్లవాలను నెగ్గ్యాగబో మన్నింతు నే
నరయున్ నిష్కరుణోంద్రమార్గమున నొయ్యాగప్పముల్ గొందునో
నరపాలోత్తమ, దానిచేతఁగరమున్ నాకుంగరంబిచ్చెపుర్.

రా—మంచిది. మంత్రిసత్తములొనర్చు కార్యంబు లట్టివియేకదా?

మం—నరనాథా! దేవరవారితో పరివ్రాజికకూడ యేతెంచినా? లేక స్వర్గలోకంబుననే పర్యటనలు సేయుచుండెనా?

రా—(సంతోషముతో)

ఉ. ఆ మొసహాయసంపద మహాత్తరమైననుఁ జేరయుంట సు
త్రాముపురింగనంగొనఁగఁ దద్దయుఁ గల్గెను నాకుఁ గాని, నే
నా మహనీయలోకమున నంజయిడంగలనే జగంబుదా
నోమగఁజాలు శక్తిగలయుగ్మలి యాపెను వేడ్కఁ గొల్చెదన్.

నాతోమటల స్వర్గలోకంబునకువచ్చినది. కాని యింతవఱకును దిరుగ నొక్కనాఁడును దర్శనమిచ్చియుండలేదు.

మం—ప్రభూ! అచ్చటి స్త్రీజనంబులు సౌష్టవంబున మనుష్యాంగనలనుమించియుందురనుట నిర్వివాదాంశము. మనపరివ్రాజిక నా సుందరీమణులు గౌరవించియుండిరా?

రా—(తనలో) ఆహా! అచ్చటి స్త్రీలోకమును స్మరణకుఁదెచ్చి మంత్రిసత్తముండు నన్నలయించుచున్నాఁడు. (ప్రకాశముగా) పరివ్రాజికలు జగత్త్రయంబునను బూజ్యురాండ్రే.

మం—రాజరాజా! అమరపురంబున నింద్రసముఖంబున సేవకురాండ్రగు నప్సరసలు ఘోరతపశ్శాలురగు మునీంద్రులం జలింపఁజేయు సాహసురాండ్రనివిందును. అదివాస్తవమైన విషయమగునో కాదో యను సంశయమిప్పటికిని నన్నుఁబీడించుచున్నది.

రాజు—(తనలో) ఆహా! ఈమంత్రివరుని వాక్యములు పుండుపైఁబుల్లతాకినట్లే యగుచున్నవి. నపట్టమహిషి సాహసవిషయమును, అప్సరసల సాహసమూలమున జ్ఞప్తికిదెచ్చి బాధించుచున్నాఁడు. (ప్రకాశము)

సీ. రంభాది స్వర్గర రమణులపొంగెల్లఁ
బాకశాసనుసి సత్ప్రతిభఁగాదె?
సురకామినీ మనోహరవిలాసములెల్ల
వఘవుని సంపూర్ణ మహిమఁగాదె?
అమరకాంతాసమూహ వినోదగతియెల్ల
బురుహూతు వైభవస్ఫురణఁగాదె?
బర్హిర్ముఖాంగనా భావుకంబదియెల్ల
సుత్రాముప్రాభవస్ఫురణగాదె?

గీ. అధికృతిని గౌరవంబున నంగనలకు
సాహసముగల్గుగాని రసాతలమున
నబలలగువారి కేటిసాహసము జగతి
సూత్రహీనప్రభమరకము సుడిఁగొనునొకో?

స్త్రీ లెక్కడ? సాహసమెక్కడ? (ఆత్మగతము) నాయగ్గాంగినాకుఁ జూపెదనని సాహసమెట్టిదియో పరికిలింపవలయును. (ప్రకాశము) ఓవవర్యా! చెఱసాలయందున్నఁపెఁడనవాయి ఆసాహసముం బరిశీలింపవలయుంగాన నభ్యంతరస్త్రీజనంబుల కభ్యంతరములేని యేర్పాటులుచేసి కారాగారమునుండి విడిపించి నసుందరినిదోడ్తే నాజ్ఞ యొసఁగుము.

మంత్రి—(సంతోషముతో) చిత్తము. దేవరయాజ్ఞ,
[ఉచితస్థలంబునకుఁ దోలంగి పట్టమహిషిందోడ్కొనిరా.
సేవకులు ఁబఁపును]

రాజు—నాయింతి తానుబూనిన ప్రతిననెరవేరకుండుటకై యెంతపరితపించుచున్నదోకదా! అబలయెడఁ బురుషులింటటి సాహసకా

గ్రములోనవచ్చుట పాడిగాదన్ననం దీవ్రసంకల్పులగుచు పీరల
మంత్రితరంగమున నట్టిగర్వముండకుండనొనర్చుటయే పురుషధర్మము

(ప్రమద కుమారుని వెంటనిడికొని ప్రవేశించును.)

—(చూచి) ఎవ్వరా వచ్చువారు?

దు—మహారాజా! మహారాణిగారు తమ యాజ్ఞప్రకారము
రాగారవిముక్తింజెంది యువరాజుగారితో నేతెంచియున్నారు.

—(కోపముతో) ఎవ్వఁడురా యువరాజు.

—మహారాజా! ఈతండే. [రాజుముందరగా నిల్పును]

—ఛీ! కులటా! సిగ్గులేక యువరాజనికూడఁ జెప్పుచున్నావా?

టా రాజ్యము నేలఁజాలు నధముంగొంతెచ్చి పుత్రుండుగాఁ
లటా! యేటికిఁ బ్రేలుచుంటివిఁక నీకోర్కెల విటప్రాతిమం
దులలిందీర్చుకొనంగనొప్పనిను నెందుంజూడఁగానో
కలవారిం గయికొమ్ము పొమ్ము సుతుంగైకొంము నోదుర్మతీ.

ప్ర—నాథా! విరాగనురాలనగు నన్నిట్లు నిందించెదరేమి?

రాజు—సీ! ఇంతకన్నను దుష్టమగు నపరాధముగలదా! ఇంక
నేమిసేయవలయును.

—రాజేంద్రా! నేనొనర్చిన యపరాధ మేమియు లేదు. దైవ
సాక్షిగా నీతండు తమపుత్త్రుండే

రాజు—(కోపముతో) ఏమిరా! కులటాపుత్త్రుని యువరాజుగాఁ జెప్పు
చున్నావే! ఛీ! దుర్మార్గురాలా! తొలంగిపొమ్ము.

యువరాజు-(కోపముతో దల్లిచెయివదల్చుకొని రాజసమ్ముఖమునకేగి)

క. చెలఁగుదుమఁ గులటాపుత్త్రుఁడు
కులటాపుత్త్రుండటంచుఁ గూసెదునీకుం
గలదేనినీవకు శిచెదు
కలుషంబులు బలుక నీకుఁ గాదునృపాలా!

ఏమిరా! నీతండ్రి యెవ్వండురా?

ద్విప.

...-పదంపడి యేమిజ్జరిగినది ?

...పిమ్మట నా సాహసమును రాజునకుం జూపనెంచి పరివ్రాజికా
ముతో నీనందిగ్రామ స్వర్గపురంబున కేగితిని.

రాజు.-అటుతర్వాత !

సేవకు-తర్వాత నీదేవకుండింద్రభవనంబున కేగఁగా నేనానందన వనంబున

...లుబల్లవింప, సుమముల్ తేనె...లమునుండు రాలఁగ

రాజు-మిత్రో శిలల్గరుగ భోగికులంబును, జంతుజాలముల్

ప్రమ- నాలకింప, సవిశేష ఘనరాగ సంపదగం

రాజు-...గూర్చుచుంటినొక బంగరురాతిపయిం గుమారకా.

మ. కు.- వాత, తరువాత!

నా—తరువాత నోకుమారా ! ఈనృపాలోత్తముండేతెంచి నాగా
నంబునకును, నా సౌష్ఠవంబునకు మోహితుండయి నన్ను దేవాంగ
నగా భావించి నాతో మైత్రి నెరపెను.

మా. వ—తల్లీ ! ఇందులకు ప్రబలనిదర్శన మేమయిన గలదా ?

...— లేక యేమి ?

నృపవరునంగుళీయకము నిర్మలమై తగు చంద్రహాసముం
బ్రీతిప ...గురో... నాకిడియెఁ గేవలసాఖ్యముగాఁగ నంత నే
పరిమిత ప్రమోదమున నయ్యవి గొంచు యథాస్థితంబుగా
రా పురమువచ్చియుంటిఁ బృథివీపతి తోడ శుభంబు చేకురన్.

నా పిమ్మట నేనీ... ...తనుండియుఁ జెఱసాలయందే
యు: ...డినిన్నుఁ బోషించుకొనుచున్నాను
...ంగుళీయకమును, చంద్రహాసమును రాజుచెంగటనిడుచున్నది.]
-(పరిశీలించుచుఁ దనలో) ఆహా !
...సురాంగ్రము ...బలుకఁజాలతె, చానలె చానలే, వరా
...హాల మింతునుంచు నెవరు ...పోయిట తప్పు, తప్పు సం

రాజు—...లేను పురుషులు ధీరతఁజూపుట కల్ల, కల్ల, నా

ప్ర—...హాలు సత్యము జెడియె కుమారక పత్నినలంచితింగటా !

(ప్రకాశముగ) ప్రియురాలా ! నీవు సాహసురాలవు. నా తప్పు క్షమించి నా [illegible] నాపాదింపుము.

ప్రమ— ఓ [illegible]. కేవల [illegible]బుద్ధురాలను.

రాజు— కుమారా ! నీయెడ [illegible] యపరాధ[illegible] క్షమము.

యువ— రాజా ! కుల[illegible] కుమారి [illegible] నా [illegible] నీవు [illegible] ! ([illegible])

గీ. కులయువ్వన [illegible]లుగకుండ
నన్నుగూటాన నుండని యున్న నింపు
కెరియు లజ్జ కొందక మానివలె
సమ్య[illegible] దకేటికోయమ్మ ! నీవు.

[illegible] ముగా [illegible] టకన్న
[illegible] మనున్నది.

[illegible]
[illegible] భవద్దనకు నా[illegible]
ముగా [illegible] యుత్తమము.

రాజు— కుమారా ! యువరాజా ! క్రోధమును విడువుము

యువ— (దగ్గరకు జని) జనకా ! నమస్కరించెదను.

రాజు— [illegible] యుష్మాకెభవ. ఇదు కూర్చుండుము.

([illegible] భద్రసింహాసనమునం గూర్చుండబెట్టె)

—• భ ర త వా క్య ము . •—

మ. [illegible] త్ములు రాగమగ్నులయి పిత్రాంబండ
సుతులు [illegible] లు సర్వకాలమును మెచ్చుల్
[illegible] పులు నెల్లయప్పుడను సద్భక్తింజ
పతియందత్యంత [illegible] పోచుచుండెదరు సౌభాగ్యంబుల

(అందరు నిష్క్ర

సమాప్తము.

...వైద్యగ్రంథములు



	7-0-0	...యోగ... శాస్త్రి	
... 2 వాల్యూములు			...0-0
	8-0-0	మరియూళి మంత్రం 2 భాగాలు	
...వైద్యరత్నాకరం	2-8-0		1-12-0
...నిఘంటు	2-8-0	అనుపానతరంగిణి	0-12-0
...వధిగుణకల్పం	2-0-0	అనుపానరత్నాకరం	0-12-0
...రత్నాసారం	2-8-0	అనుపానమంజరి	0-8-0
...ధవనిధానం	2-8-0	అనుభవయోగానిధి వైద్యగ్రంథం	
...ధరసంహిత	3-0-0		0-12-0
...శాస్త్రం	1-8-0	...రసతరంగిణి	0-8-0
...ప్రోక్త...	1-8-0	...సారసంగ్రహం	0-10-0
...ప్రోక్తం	1-8-0	...కల్పవల్లి	0-4-0
...కల్ప...	1-8-0	...	0-6-0
...	1-4	...వైద్యచింతామణి	
...			0-12-0
...అనుస్వరచింతామణి		...విజయం	0-10-0
		...వైద్య...	0-6-0
	2-8-0	నాడీ...మాల	0-4-0
...కోశాలు	3-0-0	నాడీ...	0-4-0
...		నాడీనిదానం	0-4-0
...	5-0-0	...	0-8-0
...గవ్యోదయం		...	0-10-0
	6-0-0	...రత్నాకరం	0-12-0
	...8-0		0-8-0

STRI SAHASAMU.

A DRAMA
IN FIVE ACTS

BY

Vempati Venkatanarayana.

Published by

Kasamsetti Seshagiri Row Bros.

BOOK SELLERS

ఏల్లూరు

Ranganathan Press

ELLORE.

1926

Copy Right

141523